4th ANNIVERSARY CELEBRATIONS


# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక | తెలుగు



తెలంగాణ ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 28 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 361/ పేజీలు : 8 / వెల : రూ.5/-



## 'ప్రజలే ఫస్ట్'.. అంచనాల మేరకు పనిచేయాలి

రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలులో ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

**అమరావతి:** రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలులో ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఐవీఆర్ఎస్‌తో పాటు వివిధ రూపాల్లో లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై సమీక్షించారు. పింఛన్ల పంపిణీ, దీపం పథకం అమలు, అన్న క్యాంటీన్ నిర్వహణ, ఇసుక సరఫరా వంటి పథకాలు, పాలసీలపై వివిధ రూపాల్లో సమాచారం సేకరించారు. గ్రామస్థాయి వరకు సిబ్బంది, ఉద్యోగులు, అధికారులపై వచ్చిన ఫీడ్ బ్యాక్ పైనా అధికారుల నివేదిక తీసుకున్నారు. 'ప్రజలే ఫస్ట్' అనే విధానంలో ప్రజల అభిప్రాయాలు, అంచనాల మేరకు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. 7 శాఖల్లో పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలపై సేకరించిన సర్వే ఫలితాలపై అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్ర స్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చంద్రబాబు తెలిపారు.

## అక్రమాస్తుల కేసులో జగన్‌కు బిగ్ రిలీఫ్

2

సుప్రీం కోర్టులో ఏపీ మాజీ సీఎం జగన్‌కు ఊరట లభించింది. సీబీఐ కేసుల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బెయిల్ రద్దు కోరుతూ రఘురామకృష్ణరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. బెయిల్ రద్దుకు సహేతుకమైన కారణాలు లేవని, అలాంటప్పుడు రద్దు అవసరం లేదని ధర్మాసనం చెప్పింది. అలాగే కేసును బదిలీ చేయాల్సిన అవసరమూ లేదని స్పష్టం చేసింది.



## బీపీఎల్ కుటుంబాలకే ఉచిత ఇంటి స్థలం

ఏపీ ప్రభుత్వం

- వివిధ అర్హత నిబంధనలు పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల
- రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు
- ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది
- పదేళ్ల కాలపరిమితితో ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించేలా కన్వేయన్స్ డీడ్ ఇవ్వనున్నారు..
- జీవితకాలంలో ఒకసారే ఉచిత ఇంటిపట్టా ఇచ్చేలా విధివిధానాలు రూపొందించారు
- ఇంటిపట్టా ఇచ్చిన రెండేళ్లలోగా నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసింది
- కేంద్ర, రాష్ట్ర గృహనిర్మాణ పథకాల్లోనూ లబ్ధిదారుగా ఉండకూడదని ఉత్తర్వుల్లో స్పష్టం

2 లో

**అమరావతి:** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకే ఉచిత ఇంటి స్థలం కేటాయించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వివిధ అర్హత నిబంధనలు

## ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంతోపాటు మెరుగైన..

# పాలన అందిస్తాం..!!


### గత ఐదేళ్లలో వచ్చిన డబ్బు ఏం చేశారో తెలియడం లేదు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే ప్రజలపై పన్నుల భారం పడుతుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు.

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే ప్రజలపై పన్నుల భారం పడుతుంది
- అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేని పరిస్థితి ఎదురవుతుంది
- స్టేట్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్-2025 నివేదికపైనా సీఎం ప్రజెంటేషన్
- నీతి ఆయోగ్ ఇచ్చిన నివేదికను స్వాగతిస్తున్నట్లు చెప్పారు..
- ఆరోగ్యంపై మనం ఎప్పుడూ దృష్టి పెడతాం..
- ఆరోగ్యం బాగుంటేనే ఏదైనా చేయగలం..
- అనారోగ్యంతో ఉంటే ఇంట్లో అందరికీ ఇబ్బందులు వస్తాయి
- ఆర్థిక పరిస్థితి బాగా లేకుంటే అభివృద్ధి పనులు సరిగా చేయలేం
- రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం అందరూ ఆలోచించాలి
- అభివృద్ధి పనులపై నిధులు ఎక్కువ ఖర్చు చేయాలి
- అభివృద్ధి పనుల వల్లే సంపద పెరుగుతుంది
- అలాగని అప్పులు చేసి.. పనులు చేస్తే ఇబ్బందులు పెరుగుతాయి
- అప్పులు తిరిగి తీర్చే శక్తి మనకు ఉందో లేదో చూడాలి
- అప్పులు చేసి తిరిగి చెల్లించే శక్తి మన రాష్ట్రానికి లేదు
- అందుకే గత ప్రభుత్వం.. ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టింది
- తెచ్చిన అప్పులను ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడితే ఆదాయం పెరగదు
- గతంలో చేసిన అప్పులకు వడ్డీ కట్టడం కూడా ప్రస్తుతం కష్టంగా ఉంది
- ఆర్థిక రంగంలో సుస్థిరత వస్తేనే రాష్ట్రం గాడిన పడుతుంది
- వైకాపా హయాంలో తలసరి ఆదాయం పెరగలేదు
- గాడిన పెట్టడానికి కొంచెం ఆలస్యం అవుతోంది. ప్రజలు అర్థం చేసుకోవాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2 లో

**అమరావతి :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే ప్రజలపై పన్నుల భారం పడుతుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నీతి ఆయోగ్ ఇచ్చిన రిపోర్టుపై సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. స్టేట్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్-2025 నివేదికపైనా సీఎం ప్రజెంటేషన్ ఇచ్చారు. నీతి ఆయోగ్ ఇచ్చిన నివేదికను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. "ఆరోగ్యంపై మనం ఎప్పుడూ దృష్టి పెడతాం. ఆరోగ్యం బాగుంటేనే ఏదైనా చేయగలం. అనారోగ్యంతో ఉంటే ఇంట్లో అందరికీ ఇబ్బందులు వస్తాయి. ఆర్థిక పరిస్థితి బాగా లేకుంటే అభివృద్ధి పనులు సరిగా చేయలేం. ఇదే కొనసాగితే చివరికి బాధపడేది ప్రజలే. రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం అందరూ ఆలోచించాలి. అభివృద్ధి పనులపై నిధులు ఎక్కువ ఖర్చు చేయాలి. అభివృద్ధి పనుల వల్లే సం



పద పెరుగుతుంది. అలాగని అప్పులు చేసి.. పనులు చేస్తే ఇబ్బందులు పెరుగుతాయి. అప్పులు తిరిగి తీర్చే శక్తి మనకు ఉందో లేదో చూడాలి. అప్పులు చేసి తిరిగి చెల్లించే శక్తి మన రాష్ట్రానికి లేదు. అందుకే గత ప్రభుత్వం.. ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టింది. గత ఐదేళ్లలో వచ్చిన డబ్బును ఏం చేశారో తెలియడం లేదు. తెచ్చిన అప్పులను ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడితే ఆదాయం పెరగదు. గతంలో చేసిన అప్పులకు వడ్డీ కట్టడం కూడా ప్రస్తుతం కష్టంగా ఉంది" అని చంద్రబాబు అన్నారు. "2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.67 వేల కోట్లు అప్పులు తెచ్చారు. కానీ, ఆ రుణాలను కనీస స్థాయిలో కూడా అభివృద్ధి ప్రాజెక్టులకు వినియోగించలేదు. వచ్చిన డబ్బులతో వైకాపా ప్రభుత్వం దుబారా ఖర్చులు చేసింది. రాష్ట్ర ఆదాయం కూడా 17.1 శాతం నుంచి 9.8 శాతానికి తగ్గిపోయింది. అప్పులు 16.5 శాతం మేర పెరిగాయి. వడ్డీ కట్టే మొత్తం కూడా 15శాతం పెరిగింది. ఇవి కాకుండా ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ కూడా పెద్ద మొత్తంలో జరిగాయి. వైకాపా హయాంలో ఎక్కువ వడ్డీకి అప్పులు తేవడం,

## నాటి కన్నీటి గాథలు..ఇచ్చిన ప్రతి హామీ..

# గుర్తున్నాయ్..!!

: మంత్రి నారాలోకేశ్

- యువగళం పాదయాత్ర తనకు జీవితకాలం గుర్తుండిపోయే అరుదైన జ్ఞాపకం
- చరిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలై నేటికి రెండేళ్లు...
- నాటి పాలకులు దీన్ని ఆపేందుకు చేయని ప్రయత్నం లేదు..
- నాటి పాలకులు ఎన్ని అడ్డంకులు పెట్టినా ప్రజలు చూపించిన ప్రేమ నన్ను మరింత దృఢంగా మార్చింది
- పాదయాత్ర ప్రతి అడుగులో ప్రజల కష్టాలు చూశాను, ఆరోజు చూసిన కన్నీటి గాథలు నేటికీ గుర్తున్నాయి
- ఇచ్చిన ప్రతి హామీ గుర్తుంది.... ప్రజల ఆకాంక్షకు తగ్గట్టుగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది..
- హామీలు అన్ని క్రమపద్ధతిలో అమలు చేస్తున్నాం
- ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగమైన ప్రతి ఒక్కరికీ, నన్ను ఆదరించిన ప్రజలకు ధన్యవాదాలు

2 లో



**అమరావతి:** యువగళం పాదయాత్ర తనకు జీవితకాలం గుర్తుండిపోయే అరుదైన జ్ఞాపకమని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. "నియంతృత్వాన్ని, నిర్బంధాలను దాటుకొని రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాలు, 97 నియోజకవర్గాలు, 2,097 గ్రామాలు మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్లు సాగిన చరిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలై నేటికి రెండేళ్లు. నాటి పాలకులు దీన్ని ఆపేందుకు చేయని ప్రయత్నం లేదు. మైక్ వెహికల్ సీజ్ చేయడం నుంచి యువగళం వాలంటీర్లను అరెస్టు చేయడం వరకూ అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారు. నాటి పాలకులు ఎన్ని అడ్డంకులు పెట్టినా ప్రజలు చూపించిన ప్రేమ నన్ను మరింత దృఢంగా మార్చింది. పాదయాత్ర ప్రతి అడుగులో ప్రజల కష్టాలు చూశాను, ఆరోజు చూసిన కన్నీటి గాథలు నేటికీ గుర్తున్నాయి. ఇచ్చిన ప్రతి హామీ గుర్తుంది. ప్రజల ఆకాంక్షకు తగ్గట్టుగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది. హామీలు అన్ని క్రమపద్ధతిలో

## బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి

# మంగళం?



### నిపుణులు ఏమంటున్నారు?

- ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇచ్చేందుకు పన్ను మినహాయింపులు కల్పిస్తారు
- వేతన జీవులకు ఊరట కల్పిస్తారన్న అంచనాలు ఉన్నాయి..
- అది శ్లాబుల రూపంలోనా? స్టాండర్డ్ డిడక్షన్ రూపంలోనా అన్నవి ప్రస్తుతానికి ఊహాగానాలు మాత్రమే
- ఆదాయపు పన్నుకు సంబంధించి కొత్త ప్రచారం ఒకటి తెరపైకి వచ్చింది..
- ఈసారి బడ్జెట్‌లో పాత పన్ను విధానం రద్దుకు సంబంధించి కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉంది
- వ్యక్తిగత ఆదాయపు పన్నుకు సంబంధించి ప్రస్తుతం కొత్త, పాత పన్ను విధానాలు అమలవుతున్నాయి
- 2020 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది
- కొత్త విధానం తీసుకొచ్చినప్పటి నుంచి పాత పన్ను విధానంలో ప్రభుత్వం ఎలాంటి మార్పులూ చేపట్టలేదు
- కొత్త పన్ను విధానంవైపు ఎక్కువ మందిని ఆకర్షించడం దీని ముఖ్య ఉద్దేశం
- కొత్త పన్ను విధానాన్ని దాదాపు 70 శాతం మంది ఎంపిక చేసుకున్నారు

..2వ పేజీలో

ఫిబ్రవరి 1 సమీపిస్తున్న వేళ.. బడ్జెట్‌పై మధ్య తరగతిలో అంచనాలతో పాటు ఊహాగానాలు అంతకూ పెరుగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇచ్చేందుకు పన్ను మినహాయింపులు కల్పిస్తారని, తద్వారా వేతన జీవులకు ఊరట కల్పిస్తారన్న అంచనాలు ఉన్నాయి. అది శ్లాబుల రూపంలోనా? స్టాండర్డ్ డిడక్షన్ రూపంలోనా అన్నవి ప్రస్తుతానికి ఊహాగానాలు మాత్రమే. ఇదే సమయంలో ఆదాయపు పన్నుకు సంబంధించి కొత్త ప్రచారం ఒకటి తెరపైకి వచ్చింది. ఈసారి బడ్జెట్‌లో పాత పన్ను విధానం రద్దుకు సంబంధించి కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న ప్రచారం ఊపందుకుంది. ఈ మేరకు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. వ్యక్తిగత ఆదాయపు పన్నుకు సంబంధించి ప్రస్తుతం కొత్త, పాత పన్ను విధానాలు అమలవుతున్నాయి. 2020 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. కొత్త విధానం తీసుకొచ్చినప్పటి నుంచి పాత పన్ను విధానంలో ప్రభుత్వం ఎలాంటి మార్పులూ చేపట్టలేదు. శ్లాబుల మార్పు, ప్రాథమిక పన్ను మినహాయింపు పరిమితి పెంపు, స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి పెంపు వంటి మార్పులన్నీ కొత్త పన్ను విధానంలోనే చేపట్టారు. కొత్త పన్ను విధానంవైపు ఎక్కువ మందిని ఆకర్షించడం దీని ముఖ్య ఉద్దేశం. దీన్ని బట్టి ప్రభుత్వ వైఖరి ఏంటన్నది

సూర్య



## ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంతోపాటు

# మెరుగైన పాలన అందిస్తాం..!!

**(మొదటిపేజి తరువాయి)** మూల ధన వ్యయం లేకపోవడం, పన్నులు పెంచడం లాంటి వివిధ అంశాల వల్ల ఏపీ అప్పుల ఊబిలో కూరుకుపోయింది. 2022-23లో రూ.7,244 కోట్లు మూలధన వ్యయం చేశారు. ఒక్క జలవనరు ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. 2014-19తో పోలిస్తే గత ఐదేళ్లలో మూల ధన వ్యయం 60శాతం మేర తగ్గిపోయింది. ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్‌లో ఏపీ 18వ ర్యాంకులో ఉంది. వృద్ధి రేటు లేకపోవడం వల్ల రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల మేర నష్టపోయింది. ఏటా రూ.76 వేల కోట్ల ఆదాయం పోయింది. అందుకే రాష్ట్రానికి వృద్ధి రేటు అనేది చాలా ముఖ్యమని మా ప్రభుత్వం పదే పదే ప్రస్తావిస్తోంది. తలసరి ఆదాయంలో కూడా పొరుగు రాష్ట్రాలతో పోల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజల కొనుగోలు స్థితి కూడా తగ్గింది. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక సామాజిక విధ్వంసంపై 7 శ్వేతపత్రాలు కూడా విడుదల చేశాం. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల్లో భాగంగా 15శాతం వృద్ధి రేటు కోసం ప్రణాళికలు వేస్తున్నాం. తద్వారా 2047 నాటికి తలసరి ఆదాయం రూ.58,14,916 కు చేరుతుంది. సూపర్ సిక్స్‌లో ఎన్టీఆర్ భరోసాలో భాగంగా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. దీపం 2.0 పథకంలో ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, ఇసుక, మద్యం, క్లీన్ ఎనర్జీ, ఏంఎస్ఏంఈ లాంటి కొత్త విధానాలు తీసుకువచ్చాం. రూ.8,258 కోట్ల మేర బిల్లులు క్లియర్ చేశాం. రూ.9015 కోట్ల మేర కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇచ్చి 76 పథకాలు రివైవ్ చేశాం. ఇప్పటి వరకు రూ.6,33,568 కోట్ల రూపాయలు మేర పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా 4.10 లక్షల ఉద్యోగాలు వస్తాయి. మేం ఊహించిన దానికంటే ఎక్కువ విధ్వంసం జరిగింది. రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగింది. మేము చెప్పిందే ఇప్పుడు నీతి ఆయోగ్ ధృవీకరించింది. వృద్ధిరేటు సాధిస్తే ఆదాయం పెరుగుతుంది, అప్పులు తగ్గించుకునే పరిస్థితి వస్తుంది. ఎక్కువ వడ్డీకి అప్పులు తీసుకొచ్చారు. అందుకే డెట్ రీ షెడ్యూల్‌కి వెళ్తున్నాం. ఆర్థిక రంగంలో సుస్థిరత వస్తేనే రాష్ట్రం గాడిన పడుతుంది. వైకాపా హయాంలో తలసరి ఆదాయం పెరగలేదు. కానీ, తలసరి అప్పు పెరిగింది. గాడిన పెట్టడానికి కొంచెం ఆలస్యం అవుతోంది. ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంతోపాటు మెరుగైన పాలన అందిస్తాం" అని చంద్రబాబు అన్నారు.

## నాటి కన్నీటి గాథలు..

# ఇచ్చిన ప్రతి హామీ గుర్తున్నాయ్

**(మొదటిపేజి తరువాయి)** అమలు చేస్తున్నాం. యువగళం పాదయాత్రలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగమైన ప్రతి ఒక్కరికీ, నన్ను ఆదరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు" అని లోకేశ్ పోస్టు పెట్టారు.

**యువగళం.. రాజకీయ ముఖచిత్రాన్ని మార్చివేసింది: మంత్రి నారాయణ**

అరాచక పాలన అంతానికి లోకేశ్ పాదయాత్ర నాంది పలికిందని మంత్రి నారాయణ అన్నారు. యువగళం పాదయాత్రతో రాజకీయ ముఖచిత్రాన్ని మార్చివేశారన్నారు.

**తెదేపా కేంద్ర కార్యాలయంలో వేడుకలు..** యువగళానికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. లోకేశ్ పాదయాత్ర ప్రజలకు ఒక భరోసా కల్పించిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టునే పనిలోనే లోకేశ్ ఉన్నారని ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ జీవీరెడ్డి అన్నారు. కార్యకర్తలకు తానున్నానని భరోసా ఇస్తున్నారని చెప్పారు. లోకేశ్ పాదయాత్రతో వైకాపా నేతలకు వణుకు పుట్టిందని నాదెండ్ల బ్రహ్మం అన్నారు.

## బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి

# మంగళం?

**(మొదటిపేజి తరువాయి)** చూసే వారికి స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఈసారి బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో మార్పులు చేయడంతో పాటు పాత పన్ను విధానానికి స్వస్తి పలికే విషయంపైనా ఏదో ఒక ప్రకటన ఉండొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే,



పాత పన్ను విధానం తొలగింపు అంశంపై చార్టర్డ్ అకౌంటెంట్లు, నిపుణుల్లోనూ భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులు తమకేది సరైన విధానమో లెక్కించి ఎంచుకోవడం క్లిష్టతరమైన వ్యవహారమని, కాబట్టి సులువుగా లెక్కించి ఫైల్ చేసేందుకు వీలున్న కొత్త పన్ను విధానమే కొనసాగించడం మేలని టాక్స్ నిపుణుడొకరు అభిప్రాయపడ్డారు. కొత్త పన్ను విధానాన్ని దాదాపు 70 శాతం మంది ఎంపిక చేసుకున్నారని, పెద్ద సంఖ్యలో ఉన్న వారిని కొత్త పన్ను విధానానికి మరల్చాలంటే ఇంకొన్ని మార్పులు అవసరం అని అభిప్రాయపడ్డారు. అయితే, ఒకేసారి పాత పన్ను విధానం రద్దు చేస్తే రియల్ ఎస్టేట్ రంగంతో పాటు, పన్ను ఆదా పథకాలపై ప్రభావం పడుతుందని మరో నిపుణుడు ఒకరు అభిప్రాయపడ్డారు. అంతేకాదు పాత పన్ను విధానం ఎంచుకున్న వారు ఇప్పటికే దీర్ఘకాలానికి పన్ను ప్రణాళిక వేసుకుని ఉంటారని, కాబట్టి కనీసం మూడేళ్ల వ్యవధి ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికిప్పుడు రద్దు చేయకపోయినా, పాత పన్ను విధానానికి ముగింపు పలుకుతామన్న సంకేతాన్నయితే ఇవ్వొచ్చని మరికొందరు నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి ఇవన్నీ ఊహాగానాలు మాత్రమే. నిజంగానే కేంద్రం ఆ దిశగా నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే!!

## బీపీఎల్ కుటుంబాలకే ఉచిత

# ఇంటి స్థలం : ఏపీ ప్రభుత్వం

**(మొదటిపేజి తరువాయి)**

పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. పదేళ్ల కాలపరిమితితో ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించేలా కన్వేయన్స్ డీడ్ ఇవ్వనున్నట్లు తెలిపింది. జీవితకాలంలో ఒకసారే ఉచిత ఇంటిపట్టా ఇచ్చేలా విధివిధానాలు రూపొందించారు. ఇంటిపట్టా ఇచ్చిన రెండేళ్లలోగా నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. లబ్ధిదారులకు రాష్ట్రంలో ఎక్కడా ఇంటిస్థలం, సొంతిల్లు ఉండకూడదని నిబంధన విధించింది. కేంద్ర, రాష్ట్ర గృహనిర్మాణ పథకాల్లోనూ లబ్ధిదారుగా ఉండకూడదని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

## తెలంగాణ ఆర్టీసీలో మోగిన

# సమ్మె సైరన్..

### 21 డిమాండ్లతో నోటీస్

**తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఆర్టీసీ యాజమన్యానికి 21 డిమాండ్లతో సమ్మెనోటీసులిచ్చాయి కార్మికసంఘాలు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు ఆర్టీసీ ఉద్యోగులు. తెలంగాణలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందామా..**




తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీస్ ఇచ్చాయి ఆర్టీసీ కార్మిక సంఘాలు. 21 డిమాండ్లతో సమ్మె నోటీస్ ఇచ్చారు కార్మికులు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయకపోవడంపై ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ట్రేడ్ యూనియన్లపై ఆంక్షల ఎత్తివేయాలని డిమాండ్ చేశారు కార్మికులు. 2021 నుంచి వేతన సవరణ హామీలు నెరవేర్చాలని కోరారు. ఆర్టీసీని ప్రయివేట్ పరం చేసేందుకు ప్రభుత్వం యత్నిస్తుందని ఆరోపించారు కార్మికసంఘాల నేతలు. అద్దె బస్సుల్లో ప్రైవేట్ ఉద్యోగులను నియమించడం తగదన్నారు. రెండు పీఆర్సీలు అమలు చేయాలని.. 27వందల కోట్లు సీసీఎస్, పీఎఫ్ డబ్బులు చెల్లించాలని, ఆర్టీసీలోని అన్ని విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయాలని యాజమాన్యాన్ని కోరాయి కార్మికసంఘాలు. ఎలక్ట్రిక్ బస్సులను సూపర్ లగ్జరీ, డీలక్స్, సెమీ డిలక్స్, ఎక్స్ ప్రెస్ కేటగిరీల్లో తిప్పడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్మికుల సమ్మె నోటీస్ నేపథ్యంలో బస్ భవన్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. గతంలో సమ్మె సందర్భంగా తలెత్తిన ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేశారు పోలీసులు.

# అక్రమాస్తుల కేసులో జగన్‌కు బిగ్ రిలీఫ్

**సుప్రీం కోర్టులో ఏపీ మాజీ సీఎం జగన్‌కు ఊరట లభించింది. సీబీఐ కేసుల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బెయిల్ రద్దు కోరుతూ రఘురామకృష్ణరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. బెయిల్ రద్దుకు సహేతుకమైన కారణాలు లేవని, అలాంటప్పుడు రద్దు అవసరం లేదని ధర్మాసనం చెప్పింది. అలాగే కేసును బదిలీ చేయాల్సిన అవసరమూ లేదని స్పష్టం చేసింది.**

వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసుల విచారణ మరో ధర్మాసనానికి బదిలీ, ఆయన బెయిల్ రద్దు చేయాలన్న ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ అవసరం



లేదని ధర్మాసనం పేర్కొంది. బెయిల్ రద్దుకు సహేతుకమైన కారణాలు లేవని.. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్‌చంద్ర మిశ్రా బెంచ్ అభిప్రాయపడింది. దీంతో హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటామని రఘురామ తరఫు లాయర్ కోరగా.. ధర్మాసనం అంగీకరించింది. దీంతో ఈ పిటిషన్ డిస్మిస్ అయింది. మరోవైపు ట్రయల్ వేగంగా సాగాలని, విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలన్న పిటిషన్‌పై ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. జగన్ కేసును తెలంగాణ హైకోర్టు పర్యవేక్షిస్తోందని.. ప్రజాప్రతినిధుల విషయంలో రోజువారీ విచారణ చేపట్టాలంటూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ కేసుకూ వర్తిస్తుందని ధర్మాసనం తెలిపింది. ట్రయల్ కోర్టు.. అలా విచారణ జరుపుతుందో లేదో హైకోర్టు పర్యవేక్షణ చేయాలని ఆదేశించింది. అంచేత పిటిషన్‌ను మరో రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.

## వైఎస్ జగన్ మార్గంలో

# అస్సాం సీఎం..

**ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాల్లో పెద్దన్నగా ఉన్న అస్సాం తాజాగా మరో 3 రాజధానుల ప్రస్తావనతో వార్తల్లో నిలిచింది. ఇప్పటికే ఆ రాష్ట్రానికి దిస్‌పూర్ (గువాహటిలో ఒక భాగం) రాష్ట్ర రాజధానిగా ఉంది. ఇది రాష్ట్రానికి పశ్చిమాన ఒక మూలన బ్రహ్మపుత్ర నదికి, హిమాలయ పర్వత సానువులకు మధ్యన విస్తరించి ఉంటుంది.**

అస్సాం ముఖ్యమంత్రి హేమంత బిశ్వ శర్మ.. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అనుసరిస్తున్నారు. హిమాలయాలు, బ్రహ్మపుత్ర నదీ లోయ మధ్య సువిశాలంగా విస్తరించిన అస్సాం రాష్ట్రానికి దిబ్రూగఢ్‌ను రెండవ రాజధానిని చేస్తానని ప్రకటించడంతో పాటు తేజ్‌పూర్‌లో మరో రాజ్‌భవన్, సిల్చార్‌లో చీఫ్ సెక్రటరీ కార్యాలయంతో పాటు మినీ సెక్రటరియట్ నిర్మిస్తానంటూ గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రసంగంలో సీఎం కీలక ప్రకటన చేశారు. రానున్న మూడేళ్లలో దిబ్రూగఢ్‌ను 2వ రాజధానిగా అభివృద్ధి చేస్తామని, తేజ్‌పూర్‌ను రాష్ట్ర సాంస్కృతిక రాజధానిగా



తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ ప్రకటన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి 3 రాజధానుల పేరుతో తీసుకున్న నిర్ణయం అప్పట్లో విస్తృతంగా చర్చనీయాంశంగా మారింది. కొత్తగా ఏర్పడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సరికొత్త రాజధానిగా 'అమరావతి'ని నిర్ణయించగా, జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలన వికేంద్రీకరణ పేరుతో విశాఖపట్నం, కర్నూలు నగరాలను కూడా రాజధానులుగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయడం ద్వారా ఆ నగరాన్ని జ్యుడీషియల్ క్యాపిటల్ (న్యాయ రాజధాని)గా, విశాఖపట్నంలో సెక్రటరియట్ ఏర్పాటు చేయడం ద్వారా ఆ నగరాన్ని ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ (పాలన రాజధాని)గా, అమరావతిలో అసెంబ్లీ కార్యకలాపాలు కొనసాగించడం ద్వారా ఆ నగరాన్ని లెజిస్లేటివ్ క్యాపిటల్ (శాసన రాజధాని)గా తీర్చిదిద్దుతానని తెలిపారు. అయితే అమరావతిని రాజధానిగా తీర్చిదిద్దడం కోసం రైతుల నుంచి 33 వేల ఎకరాల భూమిని సమీకరించి, పాలనా రాజధానిని పూర్తిగా విశాఖపట్నంకు తరలించాలన్న నిర్ణయంపై నిరసనలు వ్యక్తమయ్యాయి. మరోవైపు న్యాయస్థానాల్లోనూ కేసులు దాఖలవగా, హైకోర్టు ఈ నిర్ణయానికి బ్రేకులు వేసింది. దీంతో మూడు రాజధానుల నిర్ణయం ముందుకు కదల్లేదు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్ అధికారాన్ని కోల్పోవడంతో మూడు రాజధానుల నిర్ణయానికి శాశ్వతంగా ఫుల్ స్టాప్ పడింది. అస్సాంలో మూడు కాదు, 4 రాజధానులు అయితే ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాల్లో పెద్దన్నగా ఉన్న అస్సాం తాజాగా మరో 3 రాజధానుల ప్రస్తావనతో వార్తల్లో నిలిచింది. ఇప్పటికే ఆ రాష్ట్రానికి దిస్‌పూర్ (గువాహటిలో ఒక భాగం) రాష్ట్ర రాజధానిగా ఉంది. ఇది రాష్ట్రానికి పశ్చిమాన ఒక మూలన బ్రహ్మపుత్ర నదికి, హిమాలయ పర్వత సానువులకు మధ్యన విస్తరించి ఉంటుంది. మొత్తం ఈశాన్య రాష్ట్రాల్లోకెల్లా ఈ నగరమే అతి పెద్దది. అయితే బ్రహ్మపుత్ర నదీలోయతో పాటు హిమాలయ సానువుల్లో విస్తరించిన ఈ రాష్ట్రంలో ఒక మూల నుంచి ఇంకో మూలకు వెళ్లేందుకు ఒక రోజు మొత్తం ప్రయాణం చేయాల్సిన పరిస్థితులున్నాయి. అలాగే అభివృద్ధిలోనూ అసమతుల్యత స్పష్టంగా కనిపిస్తుంది. గువాహటి నగరం పరిసర ప్రాంతాలు తప్ప రాష్ట్రంలోని మిగతా పట్టణాలు, నగరాలు అంతగా అభివృద్ధి చెందలేదు. దీన్ని దృష్టిలో పెట్టుకున్న సీఎం హేమంత బిశ్వ శర్మ.. మరో మూడు నగరాలను రాజధానులుగా ప్రకటించి.. ఆయా ప్రాంత ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో దిబ్రూగఢ్‌ను 2వ రాజధానిగా చేస్తామంటూ సీఎం ప్రకటించారు. ఈ నగరం ఎగువ అస్సాంలో బ్రహ్మపుత్ర నదికి దక్షిణాన కొలువై ఉంది. దేశ రాజధాని న్యూఢిల్లీని వివిధ రాష్ట్రాల రాజధానులకు అనుసంధానించే క్రమంలో రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయి. అయితే అస్సాంలో రాష్ట్ర రాజధాని గువహాటిని దాటుకుని దిబ్రూగఢ్ వరకు రాజధాని ఎక్స్‌ప్రెస్ ప్రయాణం చేస్తుంది. అంటో పరోక్షంగా ఇప్పటికే ఆ నగరానికి 2వ రాజధానిగా గుర్తింపునిచ్చే ప్రయత్నం చాలా కాలం క్రితమే జరిగింది. ఇప్పుడు తాజాగా సీఎం హేమంత బిశ్వ శర్మ.. ఆ నగరంలో శాశ్వత అసెంబ్లీ భవనాలను నిర్మిస్తామని తెలిపారు. అంతేకాదు, 2027 నుంచి అస్సాం అసెంబ్లీ సమావేశాల్లో ఒక సెషన్ ప్రతియేటా దిబ్రూగఢ్‌లో నిర్వహిస్తామని కూడా వెల్లడించారు. కొత్త అసెంబ్లీ భవనం నిర్మాణ పనులు జనవరి 25, 2026న ప్రారంభించి.. మూడు సంవత్సరాలలోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్ర పట్టణాభివృద్ధి ప్రణాళికలలో భాగంగా, తేజ్‌పూర్‌ను అస్సాం సాంస్కృతిక రాజధానిగా అభివృద్ధి చేస్తామని.. అక్కడ కొత్త రాజ్ భవన్‌ను నిర్మిస్తామని తెలిపారు. ఇది రాష్ట్రానికి మధ్యభాగంలో బ్రహ్మపుత్ర నదికి ఉత్తరాన కొలువై ఉంది. అస్సాం రాష్ట్రాన్ని బ్రహ్మపుత్ర నది రెండుగా చీల్చుతుందన్న విషయం తెలిసిందే. ఇందులో నదికి ఉత్తరాన ఉన్న ప్రాంతం దక్షిణాన ఉన్న ప్రాంతంతో పోల్చితే వెనుకబడి ఉంటుంది. ఈ క్రమంలో ఉత్తర అస్సాంలో.. రాష్ట్రానికి సరిగ్గా మధ్యభాగంలో ఉన్న తేజ్‌పూర్‌ను సాంస్కృతిక రాజధానిగా ప్రకటించడం ఆ ప్రాంతవాసుల మనసు గెలుచుకోడానికే అన్న చర్చ జరుగుతోంది. ఇక సిల్చార్ పట్టణం రాష్ట్ర రాజధానికి సుదూరాన.. మణిపూర్‌కు సమీపంలో ఉంటుంది. ఇక్కడికి చేరుకోవాలంటే మధ్యలో పర్వత శ్రేణులు దాటి బరాక్ లోయకు చేరుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయంతో పాటు మినీ సచివాలయం ఏర్పాటు చేయడం ద్వారా ఆ ప్రాంత ప్రజలకు పాలనను మరింత దగ్గర చేసినట్టవుతుందని సీఎం హేమంత బిశ్వ శర్మ భావిస్తున్నారు. బరాక్ లోయకు గువాహాటికి మధ్య కనెక్టివిటీని మరింత మెరుగుపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇలా గువాహటితో పాటు దిబ్రూగఢ్, తేజ్‌పూర్, సిల్చార్ నగరాలు సైతం రాజధాని హోదాను దక్కించుకోనున్నాయి. హిమాలయ రాష్ట్రాల్లో ఉత్తరాఖండ్ రాష్ట్రానికి సైతం 3 రాజధానులున్నాయి. పాలనపరమైన రాజధానిగా డెహ్రాడూన్ ఉండగా, హైకోర్టు కొలువైన నైనితాల్‌ను జ్యుడీషియల్ క్యాపిటల్‌గా వ్యవహరిస్తుంటారు. అలాగే పర్వత ప్రాంతాల్లో గైర్‌సైన్ వద్ద నిర్మించిన కొత్త అసెంబ్లీ, సచివాలయం భవనాలతో ఆ పట్టణాన్ని వేసవి రాజధానిగా వ్యవహరిస్తున్నారు. జమ్ము-కాశ్మీర్ రాష్ట్రానికి శ్రీనగర్, జమ్ము నగరాలు రాజధానులుగా ఉన్నాయి. అనేక రాష్ట్రాల్లో రాజధాని ఒకచోట, రాష్ట్ర హైకోర్టు మరోచోట కొలువై ఉన్నాయి. కర్ణాటకలో బెంగళూరుతో బెళగావిలో అసెంబ్లీ ఏర్పాటు చేసి ఒక సెషన్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తుండగా, మహారాష్ట్రలో ముంబైతో పాటు నాగ్‌పూర్‌లో ఒక సెషన్ అసెంబ్లీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అస్సాం ఏకంగా 4 నగరాలను రాజధానులుగా వ్యవహరించడం సరికొత్త చర్చకు దారితీసింది.

## జిల్లా ఎస్పీగా బిందు మాధవ్
# బాధ్యతల స్వీకరణ

**కాకినాడ బ్యూరో జనవరి 27సూర్య న్యూస్ :** జిల్లా నూతన సూపరింటెన్డెంట్ ఆఫ్ పోలీస్ అధికారిగా జి. బిందు మాధవ్ బాధ్యతలు చేపట్టారు. కర్నూల్ జిల్లా ఎస్పీగా ఇప్పటివరకు



బాధ్యతలు నిర్వహించి బదిలీపై కాకినాడ జిల్లాకు వచ్చిన బిందు మాధవ్ సోమవారం కాకినాడలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధ్య తలు తీసుకున్న అనంతరం మీడి యాతో బిందు మాధవ్ మాట్లాడా రు. ప్రజలకు ఎప్పుడూ అందుబా టులో ఉండి శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తానని అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో శాంతి భద్రతలను పూర్తిస్థాయిలో అదుపులో ఉంచేందుకు అన్ని చర్యలు చేపడతానని మహిళల భద్రతకు ప్రత్యేక కార్యాచరణలు రూపొందిస్తామని బిందు మాధవ్ తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చేయకుండా ప్రత్యేక చర్యలు చేపడతానని ప్రజల, భద్రత రక్షణకి ముందుకు సాగుతానన్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్పీకి పలువురు పోలీస్ అధికారులు అభినందనలు తెలిపారు.

## సి.బెళగల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల
# ఇద్దరు విద్యార్థులు కిడ్నాప్



**సి.బెళగల్ జనవరి 27 సూర్య న్యూస్ :** మండలంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురు కుల పాఠశాలలో విద్యను అభ్య సిస్తున్న. ఆరవ తరగతి విద్యార్థి సూర్య తేజను, ఏడవ తరగతి చదువుతున్న నవీనును గుర్తు తెలియని దుండగులు కారు ద్వారా వచ్చి కిడ్నాప్ చేసినట్టు పూర్తి సమాచారాలు తెలియాల్సి ఉంది ఎస్సై తిమ్మారెడ్డి కేసు నమోదు చేసుకుని వివరాలను దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తిమ్మారెడ్డి తెలిపారు.

## చాగల్లులో రైతు భరోసా కేంద్రం ప్రారంభించిన
# ఎంపి పురంధరేశ్వరి

**చాగల్లు జనవరి 27 సూర్య న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి, తెలుగుదేశం కూటమి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తో కలసి ఆదివారం చాగల్లు మండలంలోని చాగల్లు గ్రామంలో రైతు భరోసా కేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా జుట్ట తాతాజీ పొంగునూరు ఆవు దూడను అందరు తిలకించారు ఈ కార్యక్రమంలో నాదెళ్ల నానీ, హరిబాబు, గ్రంధి రాంబాబు, మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు మరియు రాష్ట్రంలోని కూటమీ ప్రభుత్వ హయంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని రాజమండ్రి ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు చాగల్లు మండలం మార్కొండపాడులో రూ. 50లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఆమె ఆదివారం శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టెక్సాస్ స్టేట్ చెస్ ఛాంపియన్ గా ద్వితీయ స్థానం సాధించిన
# ఏలూరు వాసి తపన్ కుషల్

**ఏలూరు జనవరి 27 సూర్య న్యూస్:** అమెరికా లో అండర్ 800 కేటగిరి 2025 టెక్సాస్ స్టేట్ రీజియన్ చెస్ ఛాంపియన్ షిప్ కోసం హోరా హోరీగా జరిగిన పోటీలో 5-4



తో ఏలూరు కు చెందిన తపన్ కుషల్ (చిన్ను)ద్వితీయ స్థానం సాధించాడు. 2024 లో డల్లాస్ సిటీ స్థాయిలో జరిగిన చెస్ టోర్నమెంట్ లో ప్రథమ స్థానం లో నిలచి 2024 చెస్ ట్రోఫీ సాధించిన తపన్ కుషల్ ఇప్పటి వరకూ స్థానికంగా ఫ్రిస్కో,దల్లాస్ లో జరిగిన అనేక చెస్ పోటీలలో 4 సార్లు విజేత గా నిలిచాడు. అతి పెద్ద రాష్ట్ర మైన టెక్సాస్ లోజరిగిన రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ లో ద్వితీయ స్థానం సాధించటం విశేషం. తపన్ కుషల్ ఏలూరు కు చెందిన, ప్రముఖ పారిశ్రామికవేత్త పులి శ్రీరాములు తనయుడు పులి క్రాంతి గాయత్రీ దేవిల గత కొన్ని వేల క్రితం ఉద్యోగరీత్యా అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడి అమెరికా పౌరత్వాన్ని ఆర్జించారు. తపన్ కుశల్ విజయంతో ఏలూరులో పండుగ వాతావరణం నెలకొంది.

# ఆలయంలో ప్రత్యేక పూజలు

**పామిడి జనవరి 27 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం నందు సోమవారం మూ వి రాట్ కి ప్రత్యేక పూజలు చేసి అనంతరం



ఆలయ ప్రధాన అర్చకుడు రామేశ్వర స్వామి ఆలయ అధికారి మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి భోగేశ్వర స్వామి దేవాలయం శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి పేరుగాంచడమే గాక ఎన్నో మహిమలు గల మహనీయుడు భోగేశ్వరుడు ఇక్కడ ఉన్నటువంటి మూలవిరాట్ ని ప్రతి సోమవారం వందలాదిమంది వస్తువు భక్తులను దర్శించుకోవడమే గాక వారు స్వామిని కొలిచిన తర్వాత వారి మహిమల గురించి ప్రతి ఒక భక్తుడు స్వామివారి దర్శించుకుంటే ఎలా అనుభూతి కలుగుతుందో అని భక్తాదులకు తెలియజేస్తూ ఉంటారని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు.


## సెయింట్ థెరిస్సా కళాశాలలోలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు
# కెరీర్ గైడెన్స్ పై అవగాహన

**ఏలూరు బ్యూరో జనవరి 27 సూర్య న్యూస్:** స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించిన కెరీర్ గైడెన్స్, కౌన్సిలింగ్ ప్రోగ్రాంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ మెర్సీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటర్మీడియట్లో మంచిర్యాంకును ఫలితాలను సాధించిన తర్వాత ఆత్మస్థైర్యంతో కెరీర్ ను ఎంచుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఎటువంటి నేపథ్యం లేకపోయినా స్వయంగా విద్యార్థులు పాఠాలను వింటూ పోటీ పరీక్షలకుతయారు కావచ్చన్నారు. మన ఆసక్తులను మనమే గుర్తించి, విద్యార్థి జీవితంలో నచ్చిన రంగంలో ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు విద్యా రంగంలో ఉన్న భవిష్యత్తు అవకాశాలను వివరించారు. జూవాలజీ అధ్యాపకురాలు



డా.మాధవీ రాణి బైపిసి విద్యార్థులకు ఉన్నత విద్యా రంగంలో గల అవకాశాలపై అవగాహన కల్పించారు. మేనేజ్మెంట్ అధ్యాపకులు హెప్సిబా సీఈసీ, ఎం ఇ సి విద్యార్థులకు చార్టెడ్ అకౌంటెన్సీ రంగంలో గల విద్య, ఉద్యోగ అవకాశాల గురించి తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ విద్యార్థినులకు నూతన విద్యా విధానంపై అవగాహన కల్పించారు. అధ్యాపకురాలు డాక్టర్ మేజర్ పీఎం సెలిన్ రోజ్ , క్రీడలు, ఆటల ద్వారా విద్యార్థులకు విద్యా రంగంలో లభించే ఉన్నత అవకాశాలను తెలియజేశారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జ్యోతిర్మయి విద్యార్థినుల కళాశాల గురించి పరిచయం చేశారు. కార్యక్ర మాన్ని డాక్టర్ సిస్టర్ మెర్సీ ఆధ్వర్యంలో జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఆర్ ఇందిర, రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డా రమ నిర్వహించారు.

# విదేశాల్లో సైతం సేవా కార్యక్రమాలు
### లవ్ అండ్ కేర్ సంస్థ ఆహ్వాన మేరకు జర్మనీలో పర్యటన



**పార్వతీపురం జనవరి 27 సూర్య న్యూస్ :** నియోజకవర్గ శాసన సభ్యులు బోనెల విజయ్ చంద్ర విదేశాల్లో సైతం సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. లవ్ అండ్ కేర్ సంస్థ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే జర్మనీ చేరుకున్నారు. అక్కడ యువతతో కలిసి పలు సేవ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ప్రధానంగా అనాధలకు ఆహారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జర్మనీలోని యువతతో కలిసి అనేక యూత్ ఆక్టివిటీస్ లో పాల్గొన్నట్లు వివరించారు. లవ్ అండ్ కేర్ సంస్థ ఆహ్వానం వల్ల జర్మనీ యువతతో గడిపి వారి ఆలోచనలు, వారి నడవడిక, వారి సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకునే అవకాశం దక్కడం సంతోషదాయకమని విజయ్ చంద్ర పేర్కొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న...
# జిల్లా ఆర్గనైటర్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి



**పామిడి జనవరి 27 సూర్య న్యూస్** పట్టణంలో నివాసముంటున్నటువంటి మైనార్టీ సోదరుడు వై సలీం కుమారులు పెళ్లి కి ఆహ్వానించారు అందులో భాగంగానే సోమవారం రేహమత్ కళ్యాణ మండపం నందు వివాహ పాల్గొన్న జిల్లా ఆర్గనైజర్ చెన్నకేశవరెడ్డి పెళ్లి కుమారుడు షామీర్ కలిసారు అనంతరం శామీర్ కుటుంబ సభ్యులు చెన్నకేశవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ మనకెందుకు ధన్యవాదాలు మనమందరం ఒకే కుటుంబ సభ్యులం ఇక్కడికి రావడం నా బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, నాగ శివ, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా
# అంధుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ

**పులివెందుల జనవరి 27 సూర్య న్యూస్:** శ్రీకృష్ణదేవరాయల 554 వ జయంతిని పురస్కరించుకొని పులివెందులలోని శ్రీ వీరనారాయణ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న



అంధుల ఆశ్రమంలో పులివెందుల శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు పండ్లు పంపిణీ చేశారు. శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమ చైర్మన్ అనిమేల రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు చూపిన మార్గం అందరికీ అనుసరణీయమన్నారు. అంతకుముందు ఉదయం పూలంగల సర్కిల్లోని శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో టీవీ9 విలేకరి కార్తీక్, సాక్షి విలేఖరి ఓం ప్రకాష్, అంబకపల్లి బాబు, నక్క విజయ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎక్కడికి వెళ్ళినా రెడ్ కార్పెట్ వేసి
# స్వాగతం పలికారు : కాగిత

**పెడన జనవరి 27 సూర్య న్యూస్ :** రాష్ట్రాన్ని ఐటీ రంగంలో అభివృద్ధి పరచటానికి పారిశ్రామిక దేశమైన దావుస్ పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,



నారా లోకేష్ బాబు లకు పారిశ్రామిక దిగ్గజ కంపెనీలన్నీ రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికాయి అని పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం కృత్తివెన్నులో మండల పార్టీ నాయకుల సమావేశం పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసీరావు అధ్యక్షతన పార్టీ సమావేశానికి ఎమ్మెల్యే ప్రసాదు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే 50 దిగ్గజ కంపెనీలు ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టడానికి ఎంవోలు చేసుకున్నారని ఆయన తెలిపారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఒక పరిశ్రమ కూడా తీసుకురాకుండా దావోస్ వెళ్లి పజిల్స్ ఆడుకుని వచ్చారని ఎద్దేవ చేశారు. అన్ని రంగాల్లో అట్టడుగు కి వెళ్లిపోయిన రాష్ట్రాన్ని ఆర్థిక అభివృద్ధి దిశగా అయినప్పుడు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేష్ బాబు రాత్రి అనక పగలనక కష్టపడుతున్నారని కితాబిచ్చారు. పారిశ్రామిక రంగంలో 57,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని కంపెనీలు తీసుకొచ్చారని, ఎన్ని యం బోల్ కుదురుకున్నారని విరుసుకు ఒక పారిశ్రామిక వేత్త కూడా రాష్ట్రానికి రాకుండా చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన మండి పడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ నాయకుడు లోకేష్ బాబు దావూస్ పర్యటనలో అనేక కంపెనీలతో ఒప్పందం తెలుసుకునే లక్షలాది ఉద్యోగాలకు రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగాలు కల్పించేందుకు దావూస్ పర్యటనే నిదర్శనమన్నారు. ఉద్యోగ కల్పన ధ్యేయంగా కూటం ప్రభుత్వం పని చేస్తుందని, గతంలో ఏ కంపెనీ రావాలన్నా భయపడి పోయే వారిని అరాచకాలు సృష్టించి ఎవరు మాట్లాడిన కేసులు పెట్టి జైల్లో పెట్టిన ప్రభుత్వాన్ని ఐదు సంవత్సరాలు పాటు భరించామని దుయ్యబట్టారు.

**యువ గళం పాదయాత్ర నేటికీ రెండు సంవత్సరాలు...** యువ నాయకుడు నారా లోకేష్ యువగళం పేరుతో రాష్ట్రమంతా తిరిగి అన్ని వర్గాల ప్రజల సాధక బాధలు తెలుసుకుని పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చిత్త శుద్ధితో పనిచేస్తున్నారన్నారు. 11 ఉమ్మడి జిల్లాల్లో 97 నియోజకవర్గాల్లో 2023 జనవరి 27 న పాదయాత్ర ప్రారంభించారన్నారు. నేటికీ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యువ నాయకుడు ఐటీ విద్య శాఖ మాత్యులునారా లోకేష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. రాష్ట్రంలో 226 రోజులు పాటు 31 26 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేసారని, పాదయాత్రలో గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టిందని ,మీటింగులు అడ్డుకోవడం, స్టూల్ పై నిర్మించింది మాట్లాడుతుంటే స్కూలు తీసివేయటం, పర్మిషన్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టటం, అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని, అయినా పాదయాత్రను విజయవంతంగా దిగ్విజయం చేశారన్నారు. పాదయాత్రలు ఇచ్చిన హామీలన్నీ కూడా సాయి శక్తుల కృషి చేస్తున్నారని మరింత అభివృద్ధి చేసేందుకు అందరిసహకారం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసీరామ్, కొమళ్ళపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు, చిన్న, వలవల తాతాజీ, ఏసు, తిరుమాని పాండురంగారావు, అశోక్, అధికారి శ్రీనివాసరావు, చెన్నకేశవరావు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ గ్రౌండ్లో మొదటిసారిగా రెపరెపలాడిన జాతీయ జెండా
### ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడిన వాకర్స్ టీమ్

**మణుగూరు జనవరి 27 సూర్య న్యూస్ :** గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి కార్యక్రమాలకు నోచుకోని (మణుగూరు ఏరియా స్టోర్ గ్రౌండ్) నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో మొదటిసారిగా జాతీయ జెండా రెపరేపలాడింది. ముందుగా 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ గ్రౌండ్లో నేతాజీ వాకర్స్ టీమ్ మహాత్మా గాంధీ, డాక్టరు బి ఆర్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేతాజీ వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ లెనిన్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రౌండ్లో ఉన్న యువకులకు,పిల్లలకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు.

**సరదాగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడిన వాకర్స్:-** గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేతాజీ వాకర్స్ టీం, ఏ అండ్ బి టీమ్ లుగా ఏర్పడి సరదాగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడారు. ఏ టీమ్ కెప్టెన్ గా జెంటిల్ మెన్ సతీష్, బి టీమ్ కెప్టెన్ గా హీరో హోండా భాస్కర్ రెడ్డి సారథ్యం వహించారు. ఈ



రెండు టీమ్ లకు టాస్ వేయగా ఏ టీమ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదటగా జెంటిల్ మెన్ సతీష్ బి టీమ్ 12 ఓవర్లకు బ్యాటింగ్ చేసి 6 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. తర్వాత 75 పరుగులను ఛేదించేందుకు బరిలోకి దిగిన భాస్కర్ రెడ్డి ఏ టీమ్ 12 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 60 పరుగులకే ఆల్ అవుట్ అయింది. ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా భద్రు దక్కించుకున్నాడు. ఆయనకు చిరు సత్కారం చేసి బహుమతి అందజేశారు. క్రికెట్ ఆడిన వాకర్స్ టీమ్ లకు బిటిపిఎస్ కాంట్రాక్టర్ రామకృష్ణ అందించిన చిరు బహుమతులను మైత్రి వెంకట రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఫ్రెండ్లిగా ఆడిన క్రికెట్ మ్యాచ్ ను ద్విగ్విజయంగా నిర్వహించిన రావులపల్లి రామూర్తిని వాకర్స్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సామా శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, దొబ్బల శేషగిరిరావు, శ్యామల రామిరెడ్డి, శంకర్ రెడ్డి, దేశబోయిన తిరుపతిరావు, ప్రసాద్, కనుకు రమేష్, బొసెట్టి రవి, బాంబే వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ శంకర్, కురిమెల్ల శ్రీనివాసరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొండి శ్యామ్ కుమార్, రామిరెడ్డి, వినీల్, వంగా సంతోష్, ఆర్ సుమన్, ఏ కిరణ్, జగదీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 28 జనవరి, 2025

### బాలల చట్టాలపై అవగాహన సదస్సు మహిళలు మరియు

# బాలల చట్టాలపై అవగాహన సదస్సు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 27 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట నియోజకవర్గంలో గౌరవరం మరియు పట్టణంలోని జెడ్.పి.హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.




జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో విద్యార్థులకు జిల్లా పిల్లల సంరక్షణ అధికారి ఎమ్.రాజేశ్వరరావు చైల్డ్ రైట్స్, చైల్డ్ మ్యారేజ్ మరియు పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. సి.డి.పి.ఓ లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ విద్యార్థులకు పర్సనల్ హైజిన్, ఎటువంటి ఆహారం తీసుకోవాలి, ఏమైనా ఇబ్బందులు ఉంటే ఏఎన్ఎమ్స్ మరియు డాక్టర్ సలహాలను పాటించాలని సూచించారు. ఎసిడిపిఓ నాగమణి మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యపరంగా జాగ్రత్తలు పాటించాలని, టోల్ ఫ్రీ నెంబర్స్ అందరికీ నోటెడ్ గా ఉండి అవసరమైన సమయంలో ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.సి.పి.ఓ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రజనీజ్వాల, శారద, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, గౌరవరం సర్పంచ్ వెంకట్, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఎఎన్ఎమ్స్, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### శ్రీ దుర్గా నాగ లింగేశ్వర స్వామి ఆశ్రమం ఆధ్వర్యంలో

# చెంచులకు అన్నదాన వితరణ దుప్పట్లు పంపిణీ

**శ్రీశైలం ప్రాజెక్టు జనవరి 27 సూర్య న్యూస్ :** శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామం (లింగాల గట్టు) ప్రాంతంలో ఉన్నటువంటి శ్రీ దుర్గ నాగ లింగేశ్వర స్వామి ఆశ్రమం శ్రీ






ఆంజనేయస్వామి ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీశైలానికి 35 కిలోమీటర్ల దూరంలో నల్లమల అడవుల్లో ఉన్నటువంటి పెద్దచెరువు ప్రాంతంలో చెంచు గిరిజనులకు అన్నదాన వితరణ మరియు దుప్పట్లు దాతలు శ్వేత, దిలీప్ కుమార్, సైదులు సహకారంతో అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ శ్రీశైలం మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దట్టమైన అడవి ప్రాంతమైన పెద్ద చెరువు చెంచు గిరిజన పుత్రులకు గూడేలలో అన్నదాన కార్యక్రమం, మరియు చలికాలం కావడంతో ఇబ్బందులు పడుతున్న చెంచులకు కప్పుకునేటువంటి దుప్పట్లు సుమారు120 కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవి, విజయ్ కుమార్, మన్నెం గౌడ్, రాంబాబు, నారాయణమ్మ, దుర్గ, కృష్ణమ్మ, మల్లి, భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఎం ఈ ఓ ను సన్మానించిన

# మండల ఫిజికల్ డైరెక్టర్లు

**రుద్రవరం జనవరి 27 సూర్య న్యూస్** రుద్రవరం మండల నూతన ఎం ఈ ఓ గా నియమితులైన వీర రాఘవయ్య ను సోమవారం నాడు రుద్రవరం మండల ఫిజికల్




డైరెక్టర్లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఆయనను శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో జడ్.పి.హెచ్. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, రుద్రవరం ఆదర్శ పాఠశాల పిడి శ్రీనివాసులు, పిడి షేక్షావలి, పిడి సత్యబాబు ,పీడి రేణుక, పిఈటి కళావతి మరియు పిఈటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శిలుతో సమీక్ష సమావేశం

**కొడవలూరు జనవరి 27 సూర్య న్యూస్ :** ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నాడు ఎంపీడీవో వెంకట సుబ్బారావు పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని మంచినీటి సదుపాయాలు కల్పించడంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఎమ్మెస్ ఎం ఈ సర్వే చేయడంలో అశ్వద్ధ వహించిన పంచాయతీ కార్యదర్శిలపై శోకాలు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. సచివాలయ సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి అని తెలియజేశారు. ఈ సందర్భంగా విస్తరణ అధికారి సాయి ప్రసాదు మాట్లాడుతూ ఇంటి పన్నులు వసూలు చేయాలని, ఎస్ డబ్ల్యు పి సి షెడ్లు పూర్తిస్థాయిలో నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను కోరారు.

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు చేతుల మీదుగా

# ఉత్తమ ఏయన్‌యంగా ప్రశంసా పత్రం తీసుకొన్న మాణిక్యమ్మ

**ప్రొద్దుటూరు జనవరి 27 సూర్య న్యూస్** 76 వ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ప్రొద్దుటూరు మండలం కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గోపవరం 4 వ సచివాలయం కు చెందిన ఐ. డి. మాణిక్యమ్మకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు చేతుల మీదుగా ఉత్తమ ఏ యన్ యం గా ప్రశంసా పత్రం తీసుకొన్న మాణిక్యమ్మ ను సోమవారం వైద్యాధికారులు డాక్టర్ హనీఫ్ బాబా డాక్టర్ శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.డాక్టర్ హనీఫ్ బాబా మాట్లాడుతూ మెరుగైన సేవలు అందించిన వారికి ఇలాంటి అవార్డు లు రావటం చాలా సంతోషం.ఇంకా బాధ్యత పెరుగుతుంది. మన ఆరోగ్య సిబ్బంది అందరు మంచి సేవలను అందిస్తున్నారు.పోటీ ప్రపంచం లో ఇంకా మెరుగైన సేవలు ప్రజలకు అందించాలని మన లక్ష్యాలను సరైన సమయానికి వంద శాతం సాధించాలని పేర్కొన్నారు . ఎ యన్ యం మాణిక్యమ్మ మాట్లాడుతూ ఈ ప్రశంసా






పత్రం అందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగ రాజు, వైద్యాధికారులు డా హనీఫ్ బాబా డాక్టర్ శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. అధికారుల ఆదేశాలతో అంకిత భావం తో పని చేస్తాను అని పేర్కొన్నారు. అభినందనలు తెలిపిన వారి లో డాక్టర్ శ్రీనివాస్ సూపర్వైజరీ స్టాఫ్ క్రిష్ణమ్మ చంద్రకళ బి ఎ వర ప్రసాద్ ఫార్మాసిస్ట్ శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ మధు ఆరోగ్య సిబ్బంది చంద్రశేఖర్ బేబీ సుమలత పాల్గొన్నారు.

# వైసిపి నుండి బిజెపిలోకి పలువురు చేరిక

### బిజెపి నాయకులు హరీష్ బాబు

**ధర్మవరం జనవరి 27 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణం 10వ వార్డు చెందిన వైసిపీ నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్. తనయుడు శాహిన్షా వారి అనుచరులు బిజెపి



పార్టీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జి యమ్ శేఖర్ మరియు హరీష్ బాబు ఆధ్వర్యంలో బిజెపి లోకి చేరారు. బిజెపి నాయకులు వారికి పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం హరీష్ బాబు. సత్య సాయి జిల్లా బిజెపి ఇంచార్జ్ జి యమ్ శేఖర్ మాట్లాడుతూ.ధర్మవరం శాసనసభ్య నియోజకవర్గంలో కూడా భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది అని. అందులో భాగంగానే వైయస్సార్ పార్టీలో కీలక నేతగా ఉన్నటువంటి కృష్ణాపురం జమీర్ అహమ్మద్. భారతీయ జనతా పార్టీలోకి సాధారణంగా ఆహ్వానిస్తున్నాం అని తెలిపారు. అరచేతితో సూర్యుని ఆపగలమా. మరి చేరికలను ఆపగలరా.భారతీయ జనతా పార్టీ శాసనసభ్య నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి వ్యక్తులను నిజాయితీగా ఉన్నటువంటి వ్యక్తులను ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలని కోరుకునే ప్రతి వ్యక్తి నీ. ప్రతి నాయకుడిని భారతీయ జనతా పార్టీలోకి చేర్చుకుని తీరుతామని అని అన్నారు.అదేవిధంగా గత ప్రభుత్వంలో ఏ నాయకుడైనా ప్రజలను ఇబ్బంది పెట్టి ఉంటే అరాచకం చేసి ఉంటే అటువంటివారి తాటతీస్తామని హెచ్చరించారు.

### పేట హైవే బస్టాండును ఉపయోగంలోకి

# తీసుకరావాలి

### వైసీపీ నాయకులు తన్నీరు డిమాండ్

**జగ్గయ్యపేట జనవరి27 సూర్య న్యూస్ :** స్థానిక ఆటోనగర్ వద్ద ఉన్న హైవే బస్టాండ్ ఒక కోటి 20 లక్షల రూపాయలతోటి నిర్మించి, ప్రారంభమై సంవత్సరం పూర్తవుతున్న




నిరుపయోగంలో ఉంది. హైవే బస్టాండ్ ని వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ ప్రజల చిరకాల ఆకాంక్ష ఈ హైవే బస్టాండ్ వెంటనే ప్రజలకి అందుబాటులోకి తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రయాణికులు బస్సు ఎక్కాలి అంటే రోడ్డు మీద ఇబ్బందిగా ఉంటుంది ప్రమాద బారిన పడే అవకాశం ఉంది, కావున త్వరితగతిన బస్టాండ్ లో బస్సులు ఆగి వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు.గత ప్రభుత్వం మొదలుపెట్టిన నిర్మాణాలను కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారుఅన్ని రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల మద్దతుతో జేఏసీ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం, అధికారులు, శాసనసభ్యులు వెంటనే బస్టాండ్ మౌలిక సదుపాయాలు కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్ మాట్లాడుతూ రాత్రిపూట హైదరాబాద్, విజయవాడ ఇతర ఊర్లకి వెళ్లాలంటే ప్రయాణికులు ప్ర ఇబ్బంది పడుతున్నారు ఈ హైవే బస్టాండ్ ఉపయోగంలోకి తీసుకువచ్చి బస్సులు ఆగితే ప్రజలకి చాలా సౌకర్యవంతంగా ఉంటుందన్నారువెంటనే హైవే బస్టాండ్ ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు,జిల్లా కార్యదర్శులు,వివిధ గ్రామాల నాయకులు, పార్టీ అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, దేవస్థాన డైరెక్టర్లు నియోజవర్గ వైయస్సార్సీపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసని తెలియజేశారు.

### బైబిల్ మిషన్ మహాసభలను ప్రభువు మహిమార్థమై

# జయప్రదం చేయండి

**ఏలూరు బ్యూరో జనవరి 27 సూర్య న్యూస్:** ఫాదర్ ఎం. దేవదాసు అయ్యగారికి దేవుడు బయలు పరిచిన బైబిల్ మిషన్ మహాసభలలో గొలుసు ప్రార్ధనలు నేడు, రేపు



నిర్వహిస్తున్నామని అపో డా. పి సజీవరావు, రెవ డా. ఎ. దైవరావులు పిలుపునిచ్చారు. ఈ మహాసభలు ప్రభువు మహిమార్థమై జరుగునట్లు, ప్రజల శరీర, ఆత్మీయ, రక్షణకై గొలుసు ప్రార్ధనలలో క్రైస్తవ ఆత్మీయులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ గొలుసు ప్రార్ధనలు రాష్ట్రంలోని బైబిల్ మిషన్ సంఘాలలో ఉదయం 9గంటలకు ప్రారంభమై రాత్రి 7:00 వరకు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు 20 సంఘాలలో ఏడుగురుకు తగ్గకుండా 14 మందితో గొలుసు ప్రార్ధనలలో పాల్గొనాలన్నారు. ఈ మహాసభలలో బైబిల్ మిషన్ క్వయర్ బృందం చే దేవుని స్తుతి ఆలాపనలు, దేశంలోని అనేకమంది పాస్టర్లచే దైవ వాక్య పరిచర్యలు జరగనున్నాయన్నారు. ఈ సమావేశంలో రెవ బి. శామ్యూల్ కృష్ణాఫర్, రెవ ఎం విజయ కుమార్, రెవ వై. ఐ. డి. ఇమ్మానుయేలు, రెవ జి. ఆర్. ఇమ్మానియేల్ రాజు బైబిల్ మిషన్ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సి.బెళగల్ లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్

**సి బెళగల్ జనవరి 27 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ మండలం వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మండలంలో సోమవారం ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక సందర్భంగా ప్రకృతి



వ్యవసాయ ఉత్పత్తులు ప్రత్యేక స్టాల్ ద్వారా అమ్మకం ప్రారంభించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మండల పరిధిలోని కొండాపురం ముడుమాల కంపాడు గ్రామాల పరిధిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పండించిన ఉత్పత్తులను ప్రతి సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు అమ్మకం జరుగుతుంది అని మండల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని ఆదిపుచ్చుకుని విషరహిత కూరగాయలు మరియు ఆకుకూరలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ కుమార్,%చీఖీూ% జగదీశ్,%మీ% వెంకటేష్, %వా%2 శేఖర్, వెంకటేష్, %వా%3 రమేష్ పరశ రాముడు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట పట్టణంలో దోమల బెడద

### ఈగల సైజు దోమలు-బెంబే లెత్తుతున్న జనాలు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 27 సూర్య న్యూస్** స్వాతంత్ర దినోత్సవం నాడు కూడా స్వేచ్ఛగా ఉండలేనే పరిస్థితి జగ్గయ్యపేటలో నెలకొంది.ఉదాహరణకి బస్టాండ్ పక్కనే ఉన్న పార్కులోకి సందడి చేస్తూ వచ్చే చిల్డ్రన్స్ మరియు పేరెంట్స్ దోమల దెబ్బకు బెంబేలెత్తుతున్నారు.సాయంత్రం 6 దాటితే పార్కులోకే కాదు ఇంటిలో నుంచి బయటికి రావాలంటేనే భయపడుతున్న పరిస్థితి.పగలు రాత్రి తేడా లేకుండా దోమలు స్వైర విహారం చేస్తున్నాయి.దోమల వల్ల చిన్న చిన్న సంతోషాలు కూడా ఎగిరిపోతున్నాయి.ఇదీ జగ్గయ్యపేట పట్టణ పరిస్థితి. గతంలో ఎన్ని సమాచారాలు ఇచ్చినా కూడా అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. దోమలుతో ప్రజలు నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారు. విచ్చల విడిగా పెరిగిన దోమలు కారణంగా అనారోగ్యం కు గురై ఆసుపత్రుల పాలవుతున్న జనాలు,మున్సిపల్ అధికార యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి కి నిదర్శనం అంటూ స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి పట్టణంలో దోమల కారణంగా ప్రజల ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారని, గతంలో అనేక పత్రికలలో వార్తలు వచ్చినప్పటికీ, సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు, దోమల వల్ల వృద్ధులు, ముఖ్యంగా చిన్నపిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్న విషయం కౌన్సిలర్లు ఈ సమస్యను కౌన్సిల్లో లేవనెత్తారు, కౌన్సిల్





సమావేశంలో ప్రస్తావించిన ఆ సమయంలో అధికారులు మున్సిపల్ చైర్మన్ కూడా ఉన్నారు. రోజులు గడుస్తున్న పట్టణంలో దోమలు విజృంభిస్తున్నాయి. ప్రజలు దోమ కాటు వల్ల, చికెన్ గునియా,మలేరియా వంటి జ్వరాల బారిన పడి ఆస్పత్రుల పాలైనప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.ఇప్పటి కైనా మున్సిపల్ అధికారులు ప్రజా ఆరోగ్యం ద్వేంగా దోమలు నివారణకు పారిశుధ్య చర్యలు, దోమలు మందు పిచికారీ కార్యక్రమం నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాలని స్థానికులు ముక్త కంఠం తో కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### లక్ష్మీ గణపతి స్వామి వారి...

## శాశ్వత అన్నదానానికి 25వేలు విరాళం



**బిక్కవోలు జనవరి 27 సూర్య న్యూస్:** బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి దేవస్థానంలో సోమవారం కృష్ణా జిల్లా ఉయ్యూరు గ్రామ వాస్తవ్యులు కొల్లి దేదీప్ సాయి కుటుంబ సభ్యులు స్వామివారి శాశ్వత అన్నదాన నిమిత్తం 25 వేల రూపాయలు విరాళంగా అందించారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ ఎస్.బి.జి రామలింగం భాస్కర్ తెలియజేశారు.

### నష్టపోయిన మిర్చి రైతులను...

## ప్రభుత్వం ఆదుకోవాలి

**రైతు, కౌలు రైతు సంఘం డిమాండ్**

**జగ్గయ్యపేట జనవరి27 సూర్య న్యూస్ :** వేరుకుళ్ళు (విల్ట్) తెగులు వల్ల నష్టపోయిన మిర్చి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు, కౌలు రైతు సంఘం నాయకులు కాకనబోయిన లింగా రావు, దంతాల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రామచంద్రుని పేట గ్రామ సమీపంలో సోమవారం రైతులతో కలిసి వేరుకుళ్ళు తెగులు సోకిన మిర్చి పంటలను నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని షేర్ మహమ్మద్ పేట, రామచంద్రుని పేట,తక్కేలపాడు గ్రామాల్లోని మిర్చి పంటలకు వేరుకుళ్ళు తెగులు సోకిందని దీనితో పూర్తిగా మిర్చి పంటలు ఎండిపోయాయని, దీనివలన రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికందే సమయంలో రైతులు నష్టపోయారు అన్నారు. ఒక ఎకరానికి మిర్చి పంటపై 1 లక్ష 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టారని, కౌలు రైతులు ఎకరం 25 వేల రూపాయలు కౌలుకు తీసుకొని సాగు చేశారన్నారు.ఈ తెగులు వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై చిన్న చూపు చూస్తున్నారని, తెలంగాణ లో పండిన పంటపై బోనస్ కూడా ఇస్తున్నారు.కానీ ఆంధ్రప్రదేశ్ లో ఆ పరిస్థితి లేదన్నారు. తక్షణమే రైతులు పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, జస్టిస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోటా కృష్ణ, రైతులు ఆరెగడ్డ వెంకయ్య, ఆరెగడ్డ హనుమంతరావు, కమ్మాలపల్లి వినోద్, రాయల నాగరాజు, కమ్మాలపల్లి అప్పారావు, కమ్మలపల్లి లక్ష్మణ పాల్గొన్నారు.



### వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి. మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మలను కలిసిన

## వైసిపి ఐటీ వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి

**తుగ్గలి జనవరి 27 సూర్య న్యూస్** మండల కేంద్రమైన తుగ్గలికి చెందిన మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి మనవుడు వైఎస్ఆర్సిపి ఐటి విభాగం అధ్యక్షులు తుగ్గలి చంద్రశేఖర్ సోమవారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ను ,మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ లను మర్యాదపూర్వకంగా కలిశారు. తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి కు ఇటీవల వైఎస్ఆర్సిపి ఐటి వింగ్ అధ్యక్షులుగా వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం ప్రకటించింది.దీంతో చంద్రశేఖర్ రెడ్డి స్థానిక మండల వైసీపీ నాయకులు తో కలిసి వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ లను కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారం లో లేకపోయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ముందుండాలని తమకు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ లు తెలియజేశారని,అందువల్ల టిడిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వైఎస్ఆర్సిపి తరపున పోరాటాలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి,తుగ్గలి శ్రీనివాసరెడ్డి, రామచంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి, మోహన్ రెడ్డి,ఎస్టి సెల్ నాయకుడు భీమా నాయక్, గుంత రఘు,విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





### అప్పుల బాధతో యువరైతు...

## ఉరేసుకుని ఆత్మహత్య

**మదనపల్లి జనవరి 27 సూర్య న్యూస్:** అప్పుల బాధతో ఉరివేసుకుని యువరైతు ఆత్మహత్య చేసుకున్నట్లు మదనపల్లె తాలూకా ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. వారు తెలిపిన వివరాలు.. చిత్తూరు జిల్లా, పుంగనూరు నియోజకవర్గం, చౌడేపల్లె మండలంలోని పరికిదొనకు చెందిన రైతు బోయకొండప్ప కొడుకు యువ రైతు వెంకటరమణ(38) మదన పల్లె సరస్వతి నగరుకు బ్రతుకు దెరవు కోసం రెండేళ్ల క్రితం వచ్చాడు. డ్రైవింగ్ రావడంతో కుటుంబ పోషణ కోసం వాయిదాల పద్ధతిలో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ షోరూమ్ లో ట్రాక్టర్ కొని బాడుగలు తోలుతూ కంతులు కట్టేవాడు. ట్రాక్టర్ కోసం చేసిన సుమారు ఆరు లక్షల అప్పులు తీరక ట్రాక్టర్ కు పంతులు చెల్లించాలని వేధిస్తూ ఉండడంతో జీవితంపై విరక్తితో ఇంటికి సమీపంలోని చింత చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య అనిత, పిల్లలు ఉన్నారు.. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న బిడ్డ చనిపోవడంతో బోయకొండప్ప, అతని భార్య,కోడలు కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.



### విద్యార్థి చావుకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవి నుండి...

# నారాయణను భర్త్ రఫ్ చేయాలి

**విద్యార్థి చావుకు కారణమైన నారాయణ కళాశాల విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషన్ ప్రకటించాలి..నారాయణ విద్యాసంస్థలలో ఫీజులు వేధింపులు ఆపాలి**

**విద్యార్థుల ప్రాణాలు పోయిన నారాయణ కళాశాల వైపు కన్నెత్తి చూడని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్..?**

**విద్యార్థి చావుకు కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**ఫీజులు వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల ప్రాణాలు కాపాడడంలో లేదా..?... పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు S.M.D.రఫీ**

**అనంతపురం జనవరి 27సూర్య న్యూస్** నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి మరణానికి కారణమైన నారాయణ సంస్థలను సీజ్ చేయాలని,, విద్యార్థి చావుకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారాయణను మంత్రి పదవి నుండి భర్రఫ్ చేయాలని . ఈరోజు నంద్యాల పట్టణంలో ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోన %ాణూాఖ% కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసే దానిమీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల ప్రాణాలు కాపాడడం లేదు అని పేర్కొన్నారు. విద్యార్థి మరణానికి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర మంత్రివర్గంలో నుండి నారాయణ కళాశాల యాజమాన్య నారాయణను మంత్రి పదవి నుండి భర్రపు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి చావుకు కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే వందలాదిమంది




విద్యార్థులు చనిపోయినప్పటికీ ఏ జిల్లాలో కూడా నారాయణ విద్యాసంస్థల పైన కేసు నమోదు కాలేదు .నారాయణ విద్యా సమస్యల యాజమాన్యులు లక్షల రూపంలో ఫీజులు దోపిడీ చేస్తున్నప్పటికీ కొంతమంది విద్యార్థులు తల్లితండ్రులు తమ విద్యార్థులు బాగుపడాలి ఎన్ని అప్పుల పాలైన ఫీజులు కడతామన్న ఆశతో విద్యా సంస్థలకు చేర్పిస్తే నారాయణ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యార్థులకు విద్యను కాకుండా వాళ్ల బాడీలో కుటుంబ సభ్యులకు అప్పజెప్పుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ సంఘటన పైన స్పందించి నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకరం చుడతామని అవసరమైతే త్వరలో నారాయణ విద్యాసంస్థలను బందుకు పిలుపునిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమం లో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు షాహీద్ జిల్లా నాయకులు మధు, కిరణ్, బాలాజీ, హరి, వంశీ, రమణ, వెంకట్ తదితరులు పోల్గొన్నారు.

### నూతన ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా

## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ధర్మవరం జనవరి 27 సూర్య న్యూస్ :** పట్టణం లో నూతన ప్రభుత్వ ఆసుపత్రి అయిన డయాలసిస్ కేంద్రాన్ని కలెక్టర్ చేతన్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. అక్కడ వ్యాధి గ్రస్తులకు అందుతున్న సేవలను. పంపిణీ చేస్తున్న మందులపై వారు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఈ నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలు గూర్చి. సమస్యలు గూర్చి సూపర్డెంట్ మాధవి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటిదాకా 21 మంది రోగులు డయాలసిస్ కోసం నమోదు చేసుకున్నారని. ప్రస్తుతం 16 మందికి డయాలసిస్ ను చేయడం జరిగిందని సూపర్డెంట్ కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో డయాలసిస్ మెడికల్ ఆఫీసర్ అభిలాష్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం

**విధులకు హాజరుకాని వైద్య అధికారులు...గ్రామీణులకు అందని వైద్య సేవలు**

**వైద్యాధికారి లేకపోవడంతో వేలవేల పోతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం**

**రుద్రవరం జనవరి 27 సూర్య న్యూస్** గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ఏర్పాటు చేసింది. వైద్య అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు గ్రామీణ ప్రాంతా నిరుపేద ప్రజలకు అందడం లేదు. రుద్రవరం మండలంలో ప్రతినెల ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం అప్పనపల్లి, పందిర్లపల్లి గ్రామాలలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. అయితే ఈ కార్యక్రమానికి వైద్యాధికారి ఎవరు హాజరు కాకపోవడంతో ప్రజలకు వైద్య సేవలు అందించే వారు కరువయ్యారు. నిబంధనల ప్రకారము ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కు కేటాయించిన వైద్యాధికారి హాజరు కావాల్సి ఉంది. ఏ ఒక్క వైద్యాధికారి కూడా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో వైద్యం కోసం వచ్చిన గ్రామీణ నిరుపేద ప్రజలు వైద్య సేవలు అందక వెనుతిరిగి పోయారు. ఇష్టానుసారంగా వైద్య అధికారులు విధులు నిర్వహిస్తూ ఉండడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందడం లేదు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్య అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంత ప్రజల కోరుతున్నారు.



### నరసాపురం గ్రామంలో ఘనంగా

## పార్వేట ఉత్సవాలు

**ఉత్సవ పల్లకి దగ్గర పూజలు చేస్తున్న భక్తులు**

**రుద్రవరం జనవరి 27 సూర్య న్యూస్** మండలంలోని నరసాపురం గ్రామంలో అహోబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆదివారం రాత్రి తిమ్మన్నపల్లె గ్రామం నుంచి ఉత్సవ పల్లకి నరసాపురం గ్రామ సమీపంలోకి రాగానే గ్రామ పెద్దలు ఎదురుగా వెళ్లి ఉత్సవ పల్లకి స్వాగతం పలికారు. అనంతరం మంగళ వాయిద్యాలతో గ్రామం లోకి ఆహ్వానించారు. గ్రామంలోని ఎంపిక చేసిన తెలుపులపై ఉత్సవ పల్లకిని కొలువు తీర్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



## తల్లిని బాధిస్తున్నారని ఆత్మహత్యాయత్నం

**మదనపల్లె జనవరి 27 సూర్య న్యూస్:** ఉరి వేసుకొని కార్పెంటర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్లు ముదివేడు పోలీసులు తెలిపారు. ఎస్సై దిలీప్ కుమార్ కథనం మేరకు.. అన్నమయ్య జిల్లా లోని తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలం, కనసానోళ్లపల్లికి చెందిన రామచంద్ర కొడుకు రవి(23) కార్పెంటర్ పనిచేస్తూ తన తల్లిని పోషించుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అదే ఊరికి చెందిన ఓ వ్యక్తి తన తల్లి పేరుతో ఉన్న ఇంటి స్థలం కార్యాలని చూస్తున్నాడు. ఆ స్థలం కోసం తన తల్లిని సోమవారం బాధించడంతో జీర్ణించుకోలేక వెళ్లి అతనికి వార్నింగ్ ఇచ్చాడు. దీంతో ఆ వ్యక్తి రవి ని మందలించడంతో తీవ్ర మనస్థాపం చెంది ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి కురబలకోట 108 కు సమాచారం అందించడంతో పైలట్ మస్తాన్, ఈ ఎంటి రఫీ బాధితుని హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి ప్రథమ చికిత్స అందించారు. అయినా ఆరోగ్యం కుదుటపడకపోవడంతో పరిస్థితి మరింతగా విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. వెంటనే కుటుంబీకుల అతని తిరుపతి రియాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు.



# నా భూమిలోకి పోనివ్వకుండా అడ్డుపడుతున్నారు

**వైసీపీ కార్యకర్త వన్నూరప్ప ఆవేదన...ఎమ్మార్వో పుణ్యవతి కి అర్జీ ఇస్తున్నా వైఎస్ఆర్సిపి నాయకులు**

**బుక్కరాయసముద్రం జనవరి 27 సూర్య న్యూస్ :** మండలంలోని చెదుల గ్రామం నందు సర్వేనెంబర్ 106 లో ఒకటిన్నర ఎకరా భూమిని వన్నూరప్ప తండ్రి కే నాగన్న పేరు మీద గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో 2013లో డి పట్టా మంజూరు చేశారు . కే నాగన్న కి నలుగురు కుమారులు ఉన్నారు వారు అందరూ కలిసి భూమి సాగు చేసుకుంటూ ఉన్నారు తన తాతల కాలం నుండి దాదాపుగా 40 ఏళ్లు తరబడి సాగు చేసుకుంటున్న ఉండగా ఇదే గ్రామానికి చెందిన పార్వతమ్మ ,ఎర్రి నాగప్ప కూటమి ప్రభుత్వం రాగానే నాగన్న కుమారులని తన భూమిలోకి తాను వెళ్లకుండా అడ్డుపడుతున్నారు అదేవిధంగా ఎమ్మార్వో మరియు పోలీసు వాళ్ళ సహకారంతో తన ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు కక్ష సాధింపు రాజకీయం చేస్తున్నారని తాను వైయస్సార్సీపి కార్యకర్తలని ఉద్దేశించి తమపై కక్ష సాధింపు చేస్తున్నారని మొన్నటి దినం వన్నూరప్ప తన పొలంలో ఆవుల షెడ్డు నిర్మాణం చేస్తూ ఉంటే పోలీసులతో అడ్డగించారు



ఇదేమిటి అడగ్గా మాకి ఎమ్మార్వో చెప్పారు ఏదైనా ఉంటే ఎమ్మార్వో తో మాట్లాడుకోండి అని పోలీసులు వాపోయారు.. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మార్వో కార్యాలయం లో వైఎస్ఆర్సిపి నాయకుల ఎమ్మార్వో కి అర్జీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ కేవలం కావాలని ఉద్దేశించి పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారని తన భూమిలో సాగు చేసుకొని ఇవ్వకుండా ఉన్నారని కూటమి ప్రభుత్వం వచ్చాక అనేక చోట్ల వైయస్ఆర్సిపి కార్యకర్తలను నాయకులను ఇబ్బంది పెడుతున్నారని బాధితుడికి తగిన న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరేష్ ,జడ్పిటిసి భాస్కర్, సర్పంచ్ పార్వతి, చెదుల సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, రంగా, లక్ష్మీనారాయణ, అన్నేరి ఆది , భయపరెడ్డి, రామ్మోహన్ రెడ్డి , వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ దేవరాయలు 555వ జయంతి ఉత్సవాలు

**ఘనంగా నిర్వహించిన రోపా ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గం**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ రాజ్య సభ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు నవంబర్ 27సూర్య న్యూస్ :** ఆంధ్రభోజుడు, సాహితీ సమరాంగణ సార్వభౌముడు, విజయనగర సామ్రాజ్యాధీశుడు, బలిజ సంఘ కులదీపకుడు శ్రీ కృష్ణదేవరాయల వారి 555వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కర్నూలు జిల్లా కేంద్రంలోని గౌరి గోపాల్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న కృష్ణ దేవరాయల విగ్రహం వద్ద రాయల అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రోపా అధ్యక్ష కార్యదర్శులు చింతలపల్లి రామ కృష్ణ, కోనేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాజ్య సభ సభ్యులు శ్రీ టీజీ వెంకటేష్ గారు ముఖ్య అతిథులుగా హాజరై బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు కోనేటి చంద్రబాబు, జిల్లా పెద్దలు డాక్టర్ వై సత్య నారాయణ, డాక్టర్ కొట్టె చెన్నయ్య, అర్జా రామకృష్ణ, బిఎ శ్రీనివాస రావు, అంచ పెద్ద స్వామి, కప్పట్రాల్ల మోహన్, నల్లగట్ల పవన్, ఎస్ చంద్ర మోహన్ తదతరులతో కలసి కృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు గొప్ప పరిపాలనాధక్షుడిగా ప్రపంచ చరిత్రలో ఖ్యాతిగడించాడని అన్నారు. అలాంటి రాజనీతిజ్ఞుడు, సాహితీ సమరాంగణ సార్వభౌముడు బలిజ వంశీయుడు కావటం మనకెంతో గర్వకారణమన్నారు. రత్నాలు రాసులుగా పోసి అమ్మినటువంటి ఘన చరిత్ర కేవలం శ్రీకృష్ణదేవరాయల వారికే దక్కిందని, అంతే కాకుండా తన పరిపాలనలో వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి చెరువులు కుంటలను తవ్వించడం, గొలుసుకట్టు కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్స హించి దక్షిణ భారత దేశంలో కరువు లేకుండా చేసిన గొప్ప రాజు కృష్ణదేవరాయలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘీయులు ఐ వెంకటేష్, ఎస్ రామ్ నాథ్, ఎస్ బి మహిపతి, వై భాస్కర్ బాబు, బాల రాజు, ఓంకార్, జిల్లా స్పోర్ట్స్ అధికారి భూపతి రావు, యెక్కంటి శ్రీనివాసులు, పుట్టా పెద్ద గురుమూర్తి, వై శ్రీనివాస రెడ్డి, దాసరి మల్లికార్జున, ఎం దివాకర్ బాబు, టి గోపాల్, వై మధు సుదన రావు, కామిని వెంకటేశ్వ ర్లు, సురేశ్ మామిళ్ల, కొమ్ము కృష్ణుడు, సహ దేవుడు, కెవి గౌతమ్ కృష్ణ, గిరి బాబు, వై మహేష్, మహిళా నాయకురాలు కొండమీది విజయ లక్ష్మి, చింతల జ్యోతిర్మయి, కప్పట్రాల్ల హేమలత, సిహెచ్ బ్రహ్మీణి, మంజులా దేవి తదితరులు పాల్గొన్నారు.








**యువగలం పాదయాత్ర రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న అధికారానికి**

# మొదటి అడుగు యువగలం పాదయాత్ర

**టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి.ఎస్.కృష్ణారెడ్డి**

**గుంతకల్లు జనవరి 27 సూర్య న్యూస్ :** యువ నాయకుడు నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ పునర్జన్మకు మొదటి అడుగు యువగలం పాదయాత్ర నేటితో 2 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా అరాచక పాలనపై యువగలం పాదయాత్ర ఎంతో పార్టీ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యువ న్యాయవాదులు రాష్ట్ర మరియు జిల్లా లీగల్ సెల్ లోకేష్ యువగల పాదయాత్రలో పర్యటనలో పాల్గొని,వారికి తోడుగా మేమున్నామని న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేశారు. రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక ఘట్టం అన్న నారా లోకేష్ నిర్వహించిన యువగలం పాదయాత్ర 11 ఉమ్మడి జిల్లాలలో, 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 256 రోజులు, 70 బహిరంగ సభలు, 155 ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8 రచ్చబండ కార్యక్రమం 312 కిలోమీటర్లు ప్రతి అడుగులో ఆటంకం సృష్టించిన ఎక్కడ తగ్గకుండా సృష్టించిన ప్రతి సమస్యను సవాలుగా స్వీకరించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి నారా లోకేష్ కృషి ఎనలేనిదనీ ఈ సందర్భంగా తెలిపారు.



# దొంగలను పట్టుకొని రిమాండ్‌కు తరలించిన ఎస్ఐ.తిరుపతి


**మహబూబాబాద్ జనవరి 27 సూర్య న్యూస్:-** బయ్యారం మండల పరిధిలోని చొక్లతండా గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తి పాటలకు ఉపయోగించేటటువంటి ఆంప్లిఫైరు ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగిలించినారని స్తానికుల పిర్యాదు తో కేసు నమోదుచేసినట్లు ఎస్ ఐ తిరుపతి తెలిపారు.ఈ సందర్భంగా గుడిలో ఆంప్లీఫైర్. సుమారు 15 వేల రూపాయల వరకు ఉంటుందని ,ఈనెల 20 న శోక్లాతండా గ్రామానికి చెందిన ఆంగోత్ రమేష్ ఫిర్యాదు మేరకు బయ్యారం ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగించగా, సోమవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో బయ్యారం మెయిన్ రోడ్ లోని రామాలయం గుడి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు తమ ద్విచక్ర వాహనంపై ఒక ఆంప్లిఫైరు తీసుకొని వెళ్లుచుండగా వాళ్ళని ఆపి విచారించగా వారు శోక్లా తండ గ్రామంలో దొంగతనం చేసిన ఆంప్లిఫైరు ను బయ్యారంలో ఎవరికైనా అమ్ముకోవాలని ప్రయత్నం చేయబోతున్నట్లు, జగినీ తండా గ్రామానికి చెందిన అజ్మీర వీరన్న , బాలాజీ పేటకు చెందిన ధరావత్ ప్రవీణ్ లను అదుపులో తీసుకొని బయ్యారం ఎస్సై విచారించగా వారు చేసిన నేరమును ఒప్పుకున్నట్లు తెలిపారు .అజ్మీర వీరన్న గతంలో ఉప్పలపాడు హైస్కూల్ పాఠశాలలో 75 ఇంచుల గోడ టీవీ ను కూడా వారే దొంగతనం చేసి, హైదరాబాదులో గుర్తుతెలియని వ్యక్తికి అమ్మి ఆ డబ్బులు జల్సాలకు వాడుకున్నట్లు నిందితులు నేరము ఒప్పుకున్నారని తెలిపారు. బయ్యారం ఎస్సై వారి ఇద్దరి వద్ద నుండి ఒక ఆంప్లిఫైరు , ఒక ద్విచక్ర వాహనం ను స్వాధీన పరుచుకొని ఇరువురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు బయ్యారం తిరుపతిని సిబ్బంది మోహన్, వెంకటేశ్వర్లు,బాబు లను సిఐ రవికుమార్ అభినందించారు.



# పెడనలో పేదలకు రగ్గులు పంచిన ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి చిన్నా...!

**ఆప్స్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు తగు ప్రణాళికలు సిద్ధం డా.కొల్లూరి**

**కృష్ణా బ్యూరో జనవరి 27సూర్య న్యూస్ :** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా పెడనలోని భిక్షాటకులకు, పేదలకు, అమ్మ ఫుడ్ ఫౌండేషన్ లోని వృద్ధులకు 125 మందికి రగ్గులు బిస్కెట్ ప్యాకెట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ తమ సంస్థ ఆప్స్ ప్రారంభించి రెండు సంవత్సరములు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు డా. కొల్లూరి. ఇకపై ఆప్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు డా. కొల్లూరి. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉపాధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు, కొల్లిపర పూర్ణ ప్రదీప్ గుప్తా మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు జల్లూరి చిట్టి కోటయ్య సభ్యులు కొల్లూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## మైనర్, ర్యాష్ డ్రైవింగ్, రోడ్డు ప్రమాదాలపై చర్యలు తీసుకోండి

**ఆదోని జనవరి 27 సూర్య న్యూస్:** పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై అధికారులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందని రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు న్యాయవాది జీవన్ సింగ్ అన్నారు. సోమవారం ఆదోని రోటరీ క్లబ్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డి.ఎస్.పి హేమలత వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, న్యాయవాది జీవన్ సింగ్ మాట్లాడుతూ పట్టణంలో మైనర్, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సౌండ్ పొల్యూషన్ డ్రైవింగ్ లతో నిత్య ప్రమాదాలు పట్టణంలోని దాదాపు అన్ని వార్డుల్లో జరుగుతున్నాయని రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రమాదాల బారి నుండి ప్రజలను కాపాడాలని అన్నారు. మైనర్ కారు డ్రైవింగ్ వల్ల గత నాలుగు నెలల క్రితం బైపాస్ రోడ్డులో ఒకరు, గత మూడు నెలల క్రితం పట్టణంలో టూవీలర్ ర్యాష్ డ్రైవింగ్ వల్ల మరొకరు ప్రమాదాల బారినపడి చనిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు మోటార్ సైకిల్ నడపకుండా బాధ్యత తీసుకోవాలని, అదేవిధంగా ఆయా పాఠశాలల, కాలేజీల యాజమాన్యాలు కూడా తమ విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై రాకుండగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో కొంతమంది యువత తమ వాహనాల సైలెన్సర్లను తీసి చిత్ర విచిత్రమైన శబ్దాలతో కాలనీలో తిరుగుతూ పొల్యూషన్ సౌండ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పోలీసు అధికారులు అలాంటి వారిని బై ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు. పట్టణంలో జరుగుతున్న ప్రమాదాల పట్ల సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డి.ఎస్.పి హేమలత ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరగా అధికారులు స్పందించిన తీరు అభినందనీ యమని, ప్రమాదాలను అరికట్టడంలో రోటరీ క్లబ్ సభ్యులందరూ భాగస్వాములు కావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు సనత్ అయ్య, సునీల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాంప్రసాద్, భరత్ ష, ప్రశాంత్ గాంధీ, సోమశేఖర్ రెడ్డి, రాచోటి సుబ్బయ్య, విట్ట రాజేష్, సాబీర్ భాష, వికాస్ జైన్, నితీష్ గాంధీ, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ ఎలక్ట్రిషన్ దినోత్సవం

**దేవనకొండ జనవరి 27 సూర్య న్యూస్:** విద్యుత్తు పని చేసే సమయంలో చాలా జాగ్రత్తగా మేల్కొని ఉండాలని మండల విద్యుత్ రవీంద్రనాథ్ బాబు పేర్కొన్నారు .దేవనకొండ మండల కేంద్రంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ప్లంబింగ్, వర్కర్ యూనియన్ ఆఫీస్ నందు జాతీయ ఎలక్ట్రిషన్ దినోత్సవ కార్యక్రమం కు చింతమను రంగన్న అధ్యక్షతన వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల విద్యుత్ అధికారి రవీంద్రబాబు సీఐ వంశీనాథ్, గ్రామ సర్పంచ్ భర్త మాల బండ్లయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 27న థామస్ ఆల్వా ఎడిషన్ ప్రపంచానికి వెలుగునిచ్చిన దినంగా పరిగణించుకొని జాతీయ ఎలక్ట్రిషన్ దినోత్సవం గా జరుపుకుంటున్నారని 1847 న థామస్ ఆల్వా ఎడిషన్ జన్మించారని బల్బు కనుగొనెందుకు పదివేల సార్లు ప్రయత్నించారని చిట్టచివరకు బల్బును కనుక్కొని ప్రపంచానికి వెలుతురునిచ్చిన మహానీయుడని ఆయనను కొనియాడారు. ప్రయివేట్ ఎలక్ట్రిషన్ కార్మికులు మీరు పని చేసే సమయం లో పరికరాలను తప్పనిసరిగా వాడాలాలని మీ వెనుక కుటుంబం ఆదార పడి ఉంటుందని కావున మీరు చాలా జాగ్రతగా మెలగాలని వారు తెలిపారు. ప్రయివేట్ ఎలక్ట్రిషన్ కార్మికులు పని చేసే సమయం లో ప్రమాదవశాతు మరణం సంబవిస్తే పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ఆకుటుంబానికి తోడుగా నిలవాలని, ప్రధానమంత్రి చేతివృత్తుల పథకం కింద బ్యాంకు నందు ఎలాంటి షరతులు లేకుండా లబ్ధిదారులకు 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించేలా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్మికులందరికీ మండల విద్యుత్ అధికారి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా ఐడి కార్డులు బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేట్ మండల అధ్యక్షులు అచ్చుకట్ల చాంద్బాషా వైస్ ప్రెసిడెంట్ వీరేషు జనరల్ సెక్రటరీ పి రహిమాన్ మధుసూదన్ రెడ్డి, ఖాదర్ బాష ఇనాయతుల్లా, హుసేని, టి చంద్ర. అధిక సంఖ్యలో ప్రైవేటు ఎలక్ట్రిషన్ అసోసియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## కృతిక పుట్టినరోజు సందర్భంగా అంధులకు అన్నదానం, వస్త్రదానం

**పులివెందుల జనవరి 27 సూర్య న్యూస్:** పట్టణంలోని రెడ్డమ్మ పెయింట్స్ ప్రొప్రైటర్. బాలు కుమార్తె రెడ్డి కృతిక తొమ్మిదవ జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు బాలు, నందిని, అమ్మమ్మలు జయమ్మ, నారాయణమ్మ లు పట్టణంలోని శ్రీ వీర నారాయణమ్మ అంధుల ఆశ్రమంలోని అంధులకు సోమవారం వస్త్రదానం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వృద్ధాశ్రమంలోని అంధులకు రెడ్డి కృతిక చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధులకు అన్నదాన చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సందర్భంలో అన్నదాన కార్యక్రమాలు చేస్తూ పేదల ఆకలి తీర్చాలని అన్నారు.



# ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించండి

**ఎం ఎస్ ఎం ఈ సర్వే పై దృష్టి పెట్టండి...పిజిఆర్ఎస్ కు 189 దరఖాస్తులు..జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల జనవరి 27 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. మండల, డివిజన్, మున్సిపల్ స్థాయిలో జరిగిన పిజిఆర్ఎస్ మినిట్స్ సిఎంఓ పీజీఆర్ స్ గ్రూపులో నోడల్ అధికారికి పోస్ట్ చేయాలన్నారు. రీ సర్వే గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వెబ్ పోర్టల్ లో అప్లోడ్ చేసి నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరించడంతో పాటు ఆడిట్ చేయాలన్నారు. పరిష్కరించ దగ్గ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కరించలేని సమస్యలకు సరైన కారణాలు వివరిస్తూ ఎండార్స్ చేయడంతో పాటు ఏ విధంగా పరిష్కరించగలమో అన్వేషించాలన్నారు. పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి వాస్తవాలు నిర్ధారణ చేసుకొని సరి చేసుకోవడంతోపాటు రీజాయిన్డెర్లు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు సమిష్టిగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.గ్రామ, వార్డు సచివాలయం సిబ్బందిచే ఎంఎస్ఎంఈ సర్వే పూర్తి చేయించాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. హౌస్ హెూల్డ్ మాపింగ్ సంబంధించి డిఇఓ, పోలీస్, ఇరిగేషన్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యం తదితర శాఖలో 68,593 మంది మ్యాపింగ్ పెండింగులో ఉందని రెండు రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా 1514 దరఖాస్తులను వ్యూ చేయలేదని, 40 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని, 27 సీఎంఓ దరఖాస్తులు కూడా రీఓపెన్ అయ్యాయని వీటన్నిటిని తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులన్ని టిని చివరి 72 గంటల్లోగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. కోవెలకుంట్ల మండలంలో ఎస్ఆర్బిసి కాలువ ఓవర్ ఫ్లో కారణంగా 140 హెక్టార్లలో శనగ పంట దెబ్బతినిందని వ్యవసాయ శాఖ, ఎస్ఆర్బిసి జాయింట్ నివేదికలు ఇస్తే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో నమోదు చేయని 15 వేల ఎకరాలను వారం రోజులలో నమోదు చేసి తాసిల్దార్, ఆర్డీవో లాగిన్ ల నుండి పంపాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన సమస్యలన్నిటిని ఆడిట్ చేయాలన్నారు.









**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు...** 1) డోన్ మండలం యాపదిన్న గ్రామ నివాసి షేక్షావలి తాను ఉపాధి దినసర కూలినని తనకు వృద్యాప పింఛన్ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ?2) నందికొట్కూరు వాస్తవ్యుడు తాను మాజీ సైనికుడునని మిడుతూరు మండలం జలకనూరు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 586-2 లో 3.75 ఎకరాల స్థలాన్ని డి పట్టా మంజూరు చేశారని అయితే సదరు సర్వేనెంబర్ లో ఇతర వ్యక్తులపై ఉన్నట్లు తాసిల్దారు వారు చెప్తున్నారని తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 3) సిరివెళ్ల గ్రామంలో బాల వెంకటరమణ అనే వ్యక్తి 2018 నుండి ఎన్టీఆర్ భరోసా కింద తప్పుడు సర్టిఫికెట్ తో వికలాంగత్వ పెన్షన్ మొత్తం 6000 పొందుతున్నాడని విచారణ జరిపించవలసిందిగా కోరుతూ మహమ్మద్ భాష దరఖాస్తు సమర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో 189 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

### ఇంగళదహాళ్ జడ్పీ పాఠశాలను

## స్కూల్ కాంప్లెక్స్‌గా కొనసాగించాలి

**డీఈఓ కు సర్పంచ్ సుధాకర్ వినతి**

**హొళగుంద జనవరి 27 సూర్య న్యూస్:** మండలం లోగల ఇంగళదహాళ్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను స్కూల్ కాంప్లెక్స్ గా కొనసాగించాలని కోరుతూ



ఎండి హళ్లి గ్రామం సర్పంచ్ సుధాకర్ సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ ఇంగళదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో నుండి అన్ని సౌకర్యాలతో పాటు, స్కూల్ కాంప్లెక్స్ కు అవసరమైన వసతులు గదులు ఉపాధ్యాయులు ల్యాబ్ ఆట స్థలము రోడ్డు సౌకర్యము బస్సు సౌకర్యాలు ఉన్నాయని అందుకే విద్యాశాఖ అధికారులు మరొక్కసారి ఈ విషయాన్ని పరిశీలించి ఆ పాఠశాలకు స్కూల్ కాంప్లెక్స్ తిరిగి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన డీఈఓ శామ్యూల్ పాల్ ఓసారి ఆ గ్రామాన్ని మరియు పాఠశాలను పరిశీలించి విచారణ చేపట్టి తదుపరి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## ఉత్తమ సేవకు ఉత్తమ అవార్డులు

**హర్షం వ్యక్తం చేస్తున్న రెవెన్యూ సిబ్బంది**

**చిన్నగొట్టిగల్లు 27 సూర్య న్యూస్** తమ సేవలకు ఉత్తమ అవార్డులు బాధ్యతగా పనిచేస్తేనే గుర్తింపు చిన్నగొట్టిగల్లు మండలం తహసిల్దార్ జనార్ధన్ రాజుకు జిల్లా కలెక్టర్




వెంకటేశ్వర్లుచేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. అంతేకాకుండా ఆదివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మండల తాసిల్దార్ జనార్దన్ రాజుకు ఉత్తమ అవార్డులు అందజేశారు. తాసిల్దార్ జనార్దన్ రాజు విధులు నిర్వహిస్తూ రెవెన్యూ పరంగా రైతులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ అవార్డు లభించిందని తెలిపారు. అంతేకాకుండా ఈ అవార్డు రావడం పట్ల మండలంలోని డిప్యూటీ తాసిల్దార్ వాసుదేవ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానకిరామ్ సర్వేర్ గణేష్ వీఆర్వో మస్తాన్ మునిరత్నం శివ చలపతి వాసుదేవ రెడ్డి రెవిన్యూ సిబ్బంది తదితరులు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మండల కస్టర్ ఇంచార్జి కొట్టేసి కుమార్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ నాయకులు తాసిల్దార్ కి అభినందనలు తెలిపారు.

## రికార్డు అసిస్టెంట్ కు ఉత్తమ అవార్డు



**మణుగూరు జనవరి 27 సూర్య న్యూస్ :** తాహసిల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ పనిచేస్తున్న అన్నారం గ్రామానికి చెందిన గంటా వెంకటేశ్వర్లు విధి నిర్వహణలో ప్రజలకు రైతులకు అందించిన సేవలకు గాను ఉత్తమ అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదగా ఆయన ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. గత వరదల సమయంలో సేవలకు గాను ఆయన తండ్రికి కూడా అవార్డు అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.

### ఇన్చార్జి తహసిల్దారు నిజాముద్దీన్ ను సన్మానించిన

## తెదేపా నాయకులు

**హొళగుంద జనవరి 27 సూర్య న్యూస్:** హొళగుంద మండలం రెవెన్యూ ఇన్చార్జి తాసిల్దార్ నిజాముద్దీన్ ను మండల తెలుగుదేశం పార్టీ మైనారిటీ సీనియర్ నాయకులు



అబ్దుల్ సుభాన్ , డి ఎస్ భాషా, సిబిఎన్ ఆర్మీ మోయిన్, ఆలూరు వలి, నూర్, డియస్ నూర్, రజక సంఘం నాయకులు మంగయ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో రైతులకు విద్యార్థులకు ప్రజలకు అవసరమైనటువంటి రెవెన్యూ సేవలను ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కాలయాపన చేయకుండా సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రత్యేకించి రైతుల భూములకు సంబంధించిన అడంగల్ 1బి పాసుపుస్తకాలు రెవెన్యూ రికార్డులలో మార్పులు చేర్పులు అదేవిధంగా విద్యార్థులకు సంబంధించి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ప్రజలకు సంబంధించిన సేవలను త్వరితగతిన వారికి అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

### పారిశుద్ధ్య నిర్వహణలో ఆ గ్రామస్తుల

## సహకారం కూడా ఎంతో అవసరం

**ఈ ఓ ఆర్ డి ఎంఎస్ఎన్ రెడ్డి**

**పెదపూడి జనవరి 27సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా వనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం పెద్దాడ గ్రామం లో సోమవారం గ్రామ సర్పంచ్ డోకూబుర్ర మీనాక్షి అధ్యక్షతన




గ్రామాభివృద్ధి ప్రణాళికల గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈవోపీఆర్డి ఎం.ఎస్ఎ.న్ రెడ్డి, గ్రామ పెద్దలు వీరభద్రం, కాశి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈవోపీఆర్డి ఎం ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఏడాదికిపంచాయతీ చేపట్టే పనుల ప్రణాళికలకు ప్రజా భాగస్వామ్యంతో వచ్చే ఆదాయం ఎన్ఆర్ఈజీఎస్ తదితర గ్రాంట్లు మ్యాచింగ్ లు మొత్తం జమలు అలాగే ఆవబోయే ఖర్చులు చదివి వినిపించడం జరిగిందని ప్రజల ఆమోదంతో జిపిడిపి గ్రామ సభ నిర్వహించామన్నారు పారిశుద్ధ్య నిర్వహణ లో ప్రజల సహకారం వుండాలని చెత్తనుండి సంపద కేంద్రాలను పూర్తిగా నిర్వహించాలి అంటే గ్రామంలో మహిళలు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగ విడదీసి పంచాయతీ వారు ఇస్తున్న బుట్టలలోవేయాలని దానిద్వారా వర్మీ కంపోస్ట్ తయారీ మరియు ప్లాస్టిక్ రీసైక్లింగ్ కొరకు అమ్మకం ద్వారా గ్రామపంచాయతీ కి ఆదాయం వస్తోందాన్ని చెత్త సమస్యకు పూర్తి పరిస్కారం లభిస్తోందని ఆయన అన్నారు సభ అనంతరం డస్ట్బిన్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీను నిర్వహించారు.

# ముద్దటమాగి ప్రాథమిక పాఠశాలలో తాగుబోతు హెచ్.ఎం.జయరాజు

**తాగిన మైకంలో విద్యార్థిని చితకబాదిన హెచ్.ఎం**

**హెచ్.ఎం.తీరుపై పాఠశాలకు తాళం వేసి నిరసన తెలిపిన గ్రామస్థులు...సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన జిల్లా విద్యాధికారి శ్యామల్ పాల్**

**హొళగుంద జనవరి 28 సూర్య న్యూస్:** విద్యార్థులకు మంచి పాఠాలు నేర్పి వారికి విద్యాబుద్ధులు నేర్పి సన్మార్గంలో నడపాల్సిన ఓ ఉపాధ్యాయుడు తానే గాడి తప్పి దేవాలయ సమానంగా చూసుకోవాల్సిన పాఠశాలలోనే తప్ప తాగి తాను ఓ ఉపాధ్యాయుడినన్న సంగతినే మరిచి విద్యార్థుల మధ్యలోనే తాగుతూ వీరంగం సృష్టించిన సంఘటన మండలంలోని ముద్దటమాగి ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో సోమవారం మండలంలోని ముద్దటమాగి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న జయరాజు, తాను ఓ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నానన్న విషయాన్ని కూడా మరచి విద్యార్థుల మధ్యలోనే తాగుతూ ఇష్టం వచ్చిన వారిని చితకబాది చిన్నపిల్లలు అన్న సంగతినే మరిచి గుడ్డును బాదినట్లు బాది విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేశాడు. దీంతో విద్యార్థులకు పుస్తకంలోని పాఠాల కన్నా ఈ తాగుబోతు మాస్టారు తాగుడు పాటలే ఎక్కువైపోయాయి. ఈ ఉపాధ్యాయుడి తీరుతో విద్యార్థులకు ప్రతిరోజు దినదిన గండంలా గడుస్తోంది. 'మాతృదేవోభవ' 'పితృదేవోభవ' 'ఆచార్యదేవోభవ' అన్నారు– మన పెద్దలు. విద్యార్థులను సన్మార్గంలో నడిపి బతుకు పాఠాలను నేర్పే గురువుకు మన సమాజంలో తల్లిదండ్రులతో సమానంగా అత్యంత ప్రాధాన్యత ఇస్తారు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాల్సిన ఆ ఉపాధ్యాయుడే దారి తప్పితే ఇక అందులోనూ పాఠశాల యజమానిగా ఉన్న ప్రధానోపాధ్యాయుడే తప్ప తాగితే ఏం చేయాలి...? ఎవరిని అడగాలి...? ప్రతిరోజు పాఠశాలకు మద్యం సేవించి వస్తూ స్కూల్లోనే పిల్లల ముందు వెకిలి చేష్టలు చేస్తూ తాగిన మైకంలో పిల్లలను ఎడాపెడా చితక బాదుతుంటాడు. తాగిన మైకంలో పాఠశాల గదుల్లోనే నిత్యం పుష్టిగా పడుకోవటం పరిపాటిగా మారిందని పైన గ్రామస్తులు చూసి చూడకుండా వెళుతున్న రోజురోజుకు ఆ ప్రధానోపాధ్యాయుడి ఆటలు మాత్రం అణగటం లేదని గ్రామస్థులు హెచ్చరించారు. గతంలో కూడా ఈ ప్రధానోపాధ్యాయుడు పనిచేసిన చోట తన ప్రవర్తన సరిగా లేక ఉన్నతాధికారుల



చేత మొట్టికాయలు వేసుకున్నాడని అయినా తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రావటం లేదని పలువురు ఆ ప్రధానోపాధ్యాయుడు తీరుపై మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా ప్రధానోపాధ్యాయులు జయరాజ్ ప్రస్తుతం పాఠశాలలోని బాత్రూం గదులలో మందు సీసాలు ఉంచాడని, ఆ మందు సీసాలను సదరు పాఠశాల విద్యార్థులు చూడటంతోనే కోపోద్రిక్తుడైన ఆ ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులు అతి చిన్న వయసుల వారు అని కూడా చూడకుండా విద్యార్థులపై పైపుతో చితకబాదాడని దీంతో ఆ విద్యార్థులు ఉరుకులు పరుగులు వేస్తూ తమ తల్లిదండ్రులతో ఆ ప్రధానోపాధ్యాయుడి పై ఫిర్యాదు చేయటంతో వారంతా కలిసి మూకుమ్మడిగా పాఠశాల వద్దకు వచ్చి ఆరా తీయగా విద్యార్థులు మద్యం బాటిల్లను చూపించారనే నెపంతో వారిని బాదినట్లు, అంతేకాకుండా గ్రామస్తులు వచ్చి ఆయనను అడుగుతుండగానే గ్రామస్తులపై కూడా మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని చెప్పటం,మార్మూల గ్రామమైన ముద్దటమాగిలో కేవలం ఇద్దరు ఉపాధ్యాయులతో పాఠశాల కొనసాగుతోందని ఇందులో మొత్తం 149 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అందులోనూ ఒక ఉపాధ్యాయుడు డిప్యూటేషన్ పై ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని, ఉన్న ఒక్క ప్రధానోపాధ్యాయుడు కాస్త తాగుబోతుగా ఉండటంతో ఇక్కడ విద్యార్థుల జీవితం అగమ్య గోచరమని తెలుసుకొని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడి తీరుపై మండిపడుతూ పాఠశాలకు తాళం వేశారు. అలాగే విచారణ నిమిత్తం వచ్చిన మండల విద్యాధికారికి ఆ ప్రధానోపాధ్యాయుడు తీరుపై వినతి పత్రాన్ని అందించారు. తీరా వారు ఆ ప్రధానోపాధ్యాయుడు పై వీడియోలు తీసి సోషల్ మీడియా మాధ్యమం ద్వారా ప్రసారం చేయటం చూసి మత్తు దిగి వారితో రాజీకి వచ్చారని అయితే ఇంతలోనే ఆ నోట ఈ నోట మండల విద్యాధికారి జగన్నాథం కు ఈ విషయం తెలియటంతో ఆయన హుటాహుటిన పాఠశాలకు చేరుకొని మద్యం మత్తులో ఉన్న ప్రధానోపాధ్యాయుడు జయరాజును మందలించారు. దీంతో ఆయనను విద్యాధికారి కార్యాలయానికి రమ్మని చెబుతూ స్థానికంగా ప్రజలతో కలిసి ఆ ప్రధానోపాధ్యాయుడి తీరుతెనులపై ప్రాథమిక విచారణ చేపట్టగా, ప్రధానోపాధ్యాయుడి తీరు నిజంగానే సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పటంతో మండల విద్యాధికారి జగన్నాథం ప్రాథమిక విచారణ నివేదికను డివిజన్ స్థాయి విద్యాధిరులకు, మరియు జిల్లా విద్యాధికారి శామ్యూల్ పాల్కు సమర్పించానని అన్నారు.

**పాఠశాలలో మద్యం తాగిన ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన జిల్లా విద్యాధికారి శామ్యూల్ పాల్...** సోషల్ మీడియా మాధ్యమంలో ప్రధానోపాధ్యాయుడి తాగుబోతు లీలలు ప్రసారం కావడంతో జిల్లా విద్యాధికారి శ్యామ్యూల్ పాల్ వెంటనే ఆ తాగుబోతు ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకా కుండా విచారణ పూర్తయ్యే వరకు అధికారుల ఆదేశాలు లేకుండా తాను మండల హెడ్ క్వార్టర్ నుండి ఎక్కడికి వెళ్ళరాదని ఆదేశాలు ఇచ్చినట్లు ఉత్తర్వులను జారీ చేశారని మండల విద్యాధికారులు జగన్నాథం సత్యనారాయణ లు తెలిపారు.

### సౌత్ జోన్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడిగా

## మేకపాటి మాల్యాద్రి నాయుడు

**దుత్తలూరు జనవరి 27సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సౌత్ జోన్ అధ్యక్షుడిగా దుత్తలూరు మండలం నర్రవాడకు చెందిన మేకపాటి మాల్యాద్రి




నాయుదుని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గతంలో ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షుడిగా ఉంటూ విధులు నిర్వహిస్తుండేవారు. ఉదయగిరి నియోజక వర్గంలో సంస్థ ఎదుగుదలకు ఎంతో కృషి చేసిన నేపథ్యంలో ఆయనను సౌత్ జోన్ అధ్యక్షుడిగా నియమించడంపై నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవు తున్నాయి. ఈ సందర్భంగా సంస్థలో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. అదేవిధంగా మేకపాటి మాల్యాద్రి నాయుడు మాట్లాడుతూ, తనకు సౌత్ జోన్ అధ్యక్షుడిగా ఎంపిక చేసిన కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కూడారి తిరుపాలు, రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ కుమార్ మరియు సంస్థలోని సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సంస్థ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. వినియోగదారులు ఎక్కడ ఏ వస్తువు కొన్న తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, న్యాయం కోసం పోరాటం చేయవచ్చని తెలియజేశారు.

### 2 నెలల్లో యూనిట్లు వంద శాతం

## గ్రౌండింగ్ చేయండి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**శ్రీ సత్య సాయి బ్యూరో జనవరి 27 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా బీసీ సంక్షేమ శాఖలో అమలు చేస్తున్న పథకాలను సకాలంలో




అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే 2 నెలల కాలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా అందజేసే యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇటీవల రిటైరయిన బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ స్థానంలో సత్యనారాయణను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో సోమవారం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు పథకాల అమలు తీరు తెన్నులపై చర్చించారు. రాబోయే రెండు నెలల కాలం ఎంతో విలువైనదని, లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా వివిధ స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా రుణాలు త్వరితగతిన మంజూరు చేయించి,యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోనూ వ్యాపారవేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్య సాధనలో భాగంగా కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని, స్వయం ఉపాధి కింద యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సత్యనారాయణకు మంత్రి సవిత సూచించారు.

# స్పందనలో పరిష్కారం కానీ ప్రజల సమస్యలు..

**అర్జీదారులు బారులు తీరిన పరిష్కారం నిల్ ...ప్రతి సోమవారం ఒకే సమస్యలు పై అర్జీలు.**

**యువ కలెక్టర్ పరిష్కారం చూపించడంలో విఫలం**

**నెల్లూరు బ్యూరో జనవరి 27 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రతి సోమవారం ఆయా జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లో ఫిర్యాదులు స్వీకరిస్తూ వస్తారు.. నియోజకవర్గ మండల స్థాయిలో పరిష్కారం కానీ అనేక సమస్యలకు ఈ పరిష్కార వేదిక పరిష్కారం చూపిస్తుందని ప్రజల నమ్మకం. ఎందరో కలెక్టర్లు మరి ఎందరో ఆర్డీవోలు పరిష్కారం మాత్రం మళ్లీ కొత్త కలెక్టర్కు ఎదురీతే... యువ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఓ ఆనంద్ వచ్చినప్పటి నుంచి పరిష్కార చూపిస్తారనే అర్జీలతో కలెక్టర్ కార్యాలయానికి పోటెత్తారు ఫిర్యాదుదారులు . ప్రతి సోమవారం ఒకే సమస్యలపై ప్రజలు అనేకసార్లు స్పందనకు రావడం అధికారులకు కలెక్టర్ ఆదేశాలు చేయడం కింద స్థాయిలో ఆ అధికారులు పరిష్కారం చేయకపోవడంతో వీసికెత్తిన ప్రజలు అధికారులతో వాదనలకు దిగుతున్న వైనం కూడా లేకపోలేదు... అయితే జిల్లా కేంద్రమైన నెల్లూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం కలెక్టర్ ను కలిసి తమ గోదు ని విన్నవించుకునేందుకు అజ్జీదారులు క్యూ లైన్ లో బార్లు కట్టారు. గతవారం సంక్రాంతి సెలవు కావడంతో సోమవారం అర్జీలతో కలెక్టర్ కార్యాలయం అర్జీ దారులతో కళకళలాడింది. ప్రతి నియోజకవర్గాల నుండి మండలాల వరకు భూ సమస్యలు, పెన్షన్ సమస్యలు, రోడ్డు సమస్యలు, తలెత్తడం ప్రజలకు సంబంధించిన భూములు ప్రభుత్వాలు లాక్కున్నాయంటూ మరో కొంతమంది అర్జీ ఇచ్చేందుకు బారులు తీరారు... మరోపక్క అన్యాయంగా ఇటువంటి సమాచారం లేకుండా






ఇల్లు పగలగొట్టారని, ఆవేదన వ్యక్తం చేశారు బోగోలు మండలం ఉమామహేశ్వర్ పంచాయతీకి చెందిన గవర్నమెంట్ గ్రామస్తులకు తెలియకుండా హద్దులు విషయంలో గొడవలు తలెత్తయని కొట్లాట దాకా దారితీసిందని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు బోగోలు కావలి పరిసర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ ఓ ఆనందుకు ప్రతి సోమవారం అర్జీల రూపంలో స్పందన కార్యక్రమంలో చేరువవుతున్న పరిష్కారం మాత్రం అవ్వట్లేదంటూ బయటకు వచ్చి అర్జీదారులు వాపోవడం కొసమెరుపు... యువ కలెక్టర్ అయిన పరిష్కారం చూపిస్తాడు అనుకుంటే చెప్పులు అరిగేలా తిరుగుతున్న పరిష్కారం మాత్రం నీల్ అంటున్నారు. అజ్జీదారులు మరోపక్క పెన్షన్ ఇంకోపక్క అక్రమంగా తమ పొలాలు లాక్కున్నారని.. అక్రమంగా కట్టడాలు కట్టారని, అక్రమ రిజిస్ట్రేషన్ లో జరుగుతున్నాయని ఇలా అనేక సమస్యలు కలెక్టర్ ముంగిట్లో ఉన్న పరిష్కారం మాత్రం ఎంతవరకు జరిగాయి అనేది మాత్రం అధికారుల నుంచి సమాధానం గోప్యంగా ఉంచుతున్నారు. యధావిధిగా మరియు సోమవారం కొత్త అర్జీలతో వస్తారు అనుకుంటే పాత తంతే ప్రతి సోమవారం కలెక్టర్ ఎదురవడం పై కలెక్టర్ ఏ మాత్రం దృష్టి పెట్టడం లేదనేది వాదన... ఇకనైనా ప్రతి సోమవారం అర్జీదారులపై కలెక్టర్ కి వచ్చే ఫిర్యాదులు నిన్నిత సమయంలో పరిష్కరిస్తే ప్రజా సమస్యల వేదికలో బారులు తినే అవకాశం ఉండదేమో అని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

సూర్య



## కడియం గ్రామం లో బైక్ పై తిరుగుతూ ఎమ్మెల్యే గోరంట్ల

### రోడ్లు, డ్రైన్ పనులు పరిశీలన

**రాజమహేంద్రవరం (రూరల్) జనవరి 27సూర్య న్యూస్** కడియం గ్రామం లో సోమవారం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి బైక్ పై పర్యటించి సందడి చేశారు.





ఎంపిపి వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, అధికారులు తో కలిసి ఉప సర్పంచ్ వెలుగుబంటి నాని బైక్ పై కూర్చుని గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన పలు రోడ్లను, డ్రైన్ లను పరిశీలించారు. స్థానిక దేవిచౌక్ సెంటర్ నుండి పడాల వారి వీధి, చల్లా వారి వీధి, శెట్టిబలిజ పేట రామాలయం మీదుగా గ్రామంలో ప్రధాన వీధులు పరిశీలించారు. గ్రామంలో మిగిలిన పలు అభివృద్ధి పనులకు తక్షణమే అంచనాలు చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు. మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని బైక్ పై తిరుగుతూ అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ చేస్తూ సమస్యలు తెలుసుకోవడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి 35 ఫిర్యాదులు

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 27సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్



సిస్టం అడిషనల్ ఎస్పీ( అడ్మిన్) ఎన్. బి.ఎం మురళీకృష్ణ నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించినారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన"పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఫిర్యాదులను పరిశీలించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి,సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు.

## కోరుకొండలో కొలువున్న సోమాలమ్మతల్లి

### అమ్మవారి అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యు బత్తుల బలరాం





**తూర్పుగోదావరి /కోరుకొండ జనవరి 27సూర్య న్యూస్:** కణుపూరు గ్రామంలో కొలువై ఉన్న సోమాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న బత్తుల ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమానికి విచ్చేసిన అశేష భక్త జనులకు స్వయంగా అన్న వితరణ చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అనంతరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ని దుశ్శాలువాలతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## పెదపూడి మండలం... సర్వసభ్య సమావేశం

**పెదపూడి జనవరి 27 సూర్య న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కేత తులసి శ్రీనివాస్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం




నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సీతాపతి, ఎంపీడివో నరేందర్ రెడ్డి మరియు అధికారులు ప్రభుత్వం తరపున హుందాగా వివరణ ఇవ్వగా ప్రతిపక్ష హోదాలో పాలక సభ్యులు చక్కటి పాత్ర పోషించారు. చింతపల్లి పైన ఎంపీటీసీ సుధాకర్ వ్యవసాయ రైతులకు సంబంధించి కొన్ని సమస్యలు లేవనెత్తగా వ్యవసాయ శాఖ అధికారులు వాటికి సంబంధించి చర్యలు తీసుకోవడం జరిగిందని వివరణ ఇచ్చారు అదేవిధంగా సంపర ఉన్నత పాఠశాలలో సైకిల్ స్టాండ్ గురించి లేవనెత్తగా విద్యాశాఖ స్టాండ్ కావాలని కోరుతూ వినతిపత్రం సమర్పించమని వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తామని తెలియజేశారు. అనంతరం ఆరోగ్య శాఖకు సంబంధించి ఎంపీటీసీ వెంకటేశ్వర్లు షుగర్ ఇన్సులిన్ ప్రైమరీ హెల్త్ క్లినిక్ లో దొరకడం లేదని సమస్యను లేవనెత్తగా దానికి వైద్యశాఖ అధికారులు మెయిన్ హెల్త్ క్లినిక్ లో లభిస్తుందని వివరణ ఇచ్చారు. కైకవోలు పంట కాలువ పూడికలు తీయించమని కోరగా నిధులకు ఎస్టిమేషన్ పంపించడం జరిగిందని నిధులు మంజూరు. కాగానే పెదపూడి మండలంలోని పంట కాలువలు అన్ని మరమ్మతులు చేయడం జరుగుతుందని నీటిపారుదల శాఖ వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం ఎంపిటిసిలు సర్పంచులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల్లోనే ఉంటాం

### ఒక్క ఫోన్ కాల్ చేయండి నేనుకానీ, నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కానీ స్పందిస్తాం

### నేను ఎమ్మెల్యే ని అనే అహంకారం ప్రదర్శించే వ్యక్తిని కాదు

### ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం ప్రారంభించాడు

**నెల్లూరు జనవరి 27సూర్య న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పాత వెల్లంటి గ్రామం నుంచి కొత్త వెల్లంటి గ్రామానికి 60 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేశారు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూమొట్టమొదటి నుంచి ఈ గ్రామాల ప్రజలు పార్టీలకు అతీతంగా నన్ను గుండెల్లో పెట్టుకున్నారు. గత 3 ఎన్నికల్లో ఈ గ్రామాల ప్రజలు నాకు అఖండ మెజారిటీని అందించారు అని ఎమ్మెల్యే అన్నారు.ఈ రోడ్డుకు నా చేతులమీదుగా శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. 6 నెలల్లో పాతవెల్లంటి, కొత్తవెల్లంటి గ్రామాల్లో 2 కోట్ల 81 లక్ష రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం అని చెప్పారు.ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల్లోనే ఉంటాం. ఒక్క ఫోన్ కాల్ చేయండి నేనుకానీ, నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కానీ స్పందిస్తాం. నేను ఎమ్మెల్యే ని అనే అహంకారం ప్రదర్శించే వ్యక్తిని కాను. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మీ అందరి ఆశీస్సులతో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి






కార్యక్రమం ప్రారంభించాడు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. మీ అభిమానం, ఆశీస్సులు నాపై ఎల్లప్పుడు ఇలానే ఉండాలి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.పై కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్ యాదవ్, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, పాతవెల్లంటి సర్పంచ్ పాదర్తి రాధ, ఉప సర్పంచ్ కోట శ్రీనివాసులు రెడ్డి, కొత్తవెల్లంటి సర్పంచ్ లక్ష్మమ్మ, టిడిపి నాయకులు కుండా మురళి రెడ్డి,కుండా సురేష్ రెడ్డి, కోట జనార్ధన్ రెడ్డి ,కుండా పద్మాకర్ రెడ్డి, గుడి శ్రీనివాసులు, గుడి సురేంద్ర, వెడిచేర్ల రవీంద్ర, వన్నం ఎర్రయ్య, పాదర్తి చిన్న మస్తానయ్య, తాడిపర్తి రామాంజనేయులు, రాపూరు రత్నం, రాపూరు పద్మాకర్, బెలుమ్ శ్రీనివాసలు రెడ్డి, కైపు ఆదిత్య రెడ్డి, జనపల వెంకటరమణారెడ్డి, మారం శ్రీనివాసులురెడ్డి, ఉదయలు రెడ్డి, కైపు కృష్ణా రెడ్డి, కైపు నారాయణ రెడ్డి, కట్టా ధర్మయ్య, చిరంజీవి, అమవరపు వెంకటేశ్వర్లు, రామారావు, సురేంద్ర, వెంకట సుబ్బయ్య, నవీన్, పవన్, సిపిఎం నాయకులు చెంచయ్య, జనార్ధన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ చేతన్



**ధర్మవరం జనవరి 27 సూర్య న్యూస్** పట్టణం లో ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ చేతన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం పై వారు ఆరాధించారు. ఇందులో పాటించా ల్సిన నియమాలు అధికారులు జారీ చేయు స్పీకింగ్ ఆర్డర్ను కచ్చితంగా దరఖాసుదారునకు అందజేసి పక్కన అనేక్మెంట్ కూడా పొందపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ తో పాటు ఎమ్మార్వో నటరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు.


### అక్రిడిటేషన్ గడువు పొడిగించకుండా వెంటనే

## కొత్త అక్రిడిటేషన్‌లు ఇవ్వాలి

### వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించాలి

### జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నాయకులు డిమాండ్

**అనంతపురం జనవరి 27 సూర్య న్యూస్** అక్రిడిటేషన్ గడువు పొడిగించకుండా వెంటనే కొత్త అక్రిడిటేషన్ లు ఇవ్వాలి జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నాయకుల



డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నాయకులు కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జాపు ఆధ్వర్యంలో ఇప్పటివరకు జర్నలిస్ట్ సంక్షేమం కొరకు దశాబ్దాల కాలం నుండి పలు పోరాటాలు ఉద్యమాన్ని నిర్వహిస్తూ ముందుకెళ్తున్నామన్నారు. అయితే ఇప్పటివరకు పలు విషయాల పట్ల సంపూర్ణమైనటువంటి పరిష్కారం లేదని అందుకే మా డిమాండ్లను మరొక్కసారి మీకు వినిపిస్తున్నామన్నారు.అర్హత కలిగిన జర్నలిస్టులకు అందరికీ అక్రిడేషన్ వెంటనే మంజూరు చేయాలి.ఫిబ్రవరి వరకు పొడిగించిన అక్రిడేషన్లను, తిరిగి గడువు పొడిగించకుండా కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి. వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ప్రభుత్వమే డబుల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మించి ఇవ్వాలి.టోల్ గేట్లలో జర్నలిస్టులకు వెసలుబాటు కల్పించాలి. అక్రిడిటేషన్ కమిటీలో జాప్ యూనియన్ వారికి అవకాశం కల్పించాలి.పై డిమాండ్లను పరిశీలించి మా సమస్యలు వెంటనే పరిష్కారించాలని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీ డిమాండ్లను పరిశీలిస్తామన్నారు. వెంటనే న్యాయపరమైన కమిటీని ఏర్పాటుచేసేలా ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. మీ డిమాండ్లను అన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.జోగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జీవన్, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సభ్యులు ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, బాలకృష్ణ, రహంతుల్లా, ధనుంజయ, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణలో నిర్లక్ష్యం తగదు : బీజేపీ

**చిలమత్తూర్ (రూరల్) జనవరి 27 సూర్య న్యూస్** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయని సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు స్థానిక ఎండీఓ రమణ మూర్తీకి వినతీ పత్రం అందజేశారు.



గణతంత్ర దినోత్సవం రోజు ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ తప్పక చేయల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉంటుందని అన్నారు. అయితే కార్యదర్శి అందర్ని మండల కేంద్రంలో పాల్గొనమనడం దేనికి సంకేతం అన్నారు. విదిగా అన్ని గ్రామ సచివాలయలు(ప్రభుత్వ కార్యాలయాల) వద్ద జాతీయ జెండాను ఎగరవేయాలని ఇది సున్నితమైన అంశం అని అన్నారు. ఏదిఏమైన సంబందిత అదికారుల తీరును జరిగిన నిర్లక్ష్యాన్ని భారతీయ జనతా పార్టీగా ఖండీస్తున్నామని అన్నారు. సంబందిత అదికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపి మండల అద్యక్షుడు హరి ,ప్రసాద్,లేపాక్షి బీజేపి మండల అధ్యక్షులు ఎం నరసింహా మూర్తి.స్వాతి,రాజు, స్టేట్ ఎగ్జిగిటివ్ బి.హసీనా,నాగమణి పాల్గొన్నారు.

### జాబ్ అసోసియేషన్...

## జనరల్ బాడీ సమావేశం

**యాడికి జనవరి 27 సూర్య న్యూస్:** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనంతపురం జిల్లా జనరల్ బాడీ మీటింగ్ అనంతపురం ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ లో నిర్వహించారు.





ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగేంద్ర యాదవ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి జోగి రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జీవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మన యొక్క జాప్ మన పేరు చెప్పుకుంటూ పున్నమిరాజు బ్యాచ్ చేసేటటువంటి పనుల పైన ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఎప్పటికప్పుడు మన యొక్క సభ్యులు సభ్యత్వాన్ని పెంచుకుంటూ పోవాలని నియోజకవర్గాల కమిటీలను అతి త్వరగా వేయాలని రాష్ట్ర కమిటీ ఆదేశాలను ప్రతి ఒక్కరు కూడా నేర్చుకోవాలని పున్నం రాజ్ బ్యాచ్ వారి యొక్క కమిటీలను కూడా శాశ్వత పరిష్కారం చూపే మార్గంలో ఉప్పల లక్ష్మణ్ ఉన్నారని ఇప్పటికే పలు విషయాలలో మనం ముంద ఉన్నామని జిల్లా అధ్యక్షులు ప్రతి సభ్యులకి తెలియజేశారు . భవిష్యత్తు రాష్ట్ర కమిటీ ఎన్నికలు పిలుపునిచ్చిన ప్రతి సభ్యుడు ఒక్కొక్కరు పదిమంది చేసి చొప్పున జిల్లా 500 మంది పై సభ్యులు ఎన్నికల్లో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు. ఇందుకు అనుగుణంగా ప్రతి సభ్యుడు కూడా చాకచక్యంగా హుషారుగా ప్రతి సభ్యులు కూడా మెలగాలని నాగేంద్ర యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగి రెడ్డి ఉపాధ్యక్షుడు జీవన్ కుమారు ముందుకు అనుగుణంగా కమిటీని నడిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా నలుమూల నుంచి వచ్చినటువంటి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు యాడికి మండల అధ్యక్షుడు పాల్గొన్నారు.

# మీ అందరి సహకారం కావాలి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్

### మన ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేద్దాం...శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు..పార్టీ నాయకులతో సమావేశం

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 27సూర్య న్యూస్:** త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తన విజయానికి సహకరించాలని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కోరారు. ఈ మేరకు సోమవారం రాత్రి స్థానిక తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ మంత్రి కెఎస్ జవహర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరావు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు తదితరులతో కలిసి రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని రాష్ట్ర నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం మాట్లాడుతూ రానున్న మార్చిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో 34 నియోజకవర్గాలు ఉన్నాయని, ఆయా



నియోజకవర్గాల్లోని పార్టీ నాయకులతో సమావేశమై ఎమ్మెల్సీ ఎన్నికల విషయమై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గత ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి తన విజయానికి పాటుపడాలని కోరారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం తరపున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి అఖండ విజయం చేకూర్చే విధంగా మనమంతా కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా అయితే తన విజయం కోసం కృషి చేశారో అదే రీతిలో పేరాబత్తుల రాజశేఖరానికి విజయం చేకూర్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎన్నికల గురించి అవగాహన కల్పించారు. అసెంబ్లీ ఎన్నికలకు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో పార్టీ సింబల్ ఉండదని, క్రమ సంఖ్యలో నెంబర్లు ఉండి పేర్లు మాత్రమే ఉంటాయని, వాటి పట్ల ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదురుగా ఉన్న గడిలో 1వ నెంబర్ వేయించేలా గ్రాడ్యుయేట్లను ప్రోత్సహించాలని సూచించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# చిగురంత ఆశ-కొండంత నిరాశ

**ఏలూరు బ్యూరో జనవరి 27 సూర్య న్యూస్:** గత కొద్ది రోజులుగా కురుస్తున్న గూడమంచు మొక్కజొన్న రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తుంది. జిల్లాలో వేలాది



హెక్టార్లలో సాగు చేసిన పేరెంట్ మొక్కజొన్న అధికంగా కురుస్తున్న మంచు వల్ల భారీ నష్టాలు సంభవిస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. నిన్న మొన్నటి వరకు వాతావరణం అనుకూలించడంతో కళకళలాడుతున్న చేలను చూసి లాభసాటి దిగుబడులు పొందవచ్చని ఆశపడిన అన్నదాతలకు ఒక్కసారిగా వాతావరణంలో సంభవించిన పెను మార్పుల కారణంగా అధికమంచు కురుస్తుండడంతో పేరెంటు మొక్కజొన్నలో క్రాసింగ్ ప్రక్రియ సమీపిస్తుండడంతో ఆశించిన మేర క్రాసింగ్ జరగక దిగుబడులు గణనీయంగా తగ్గే అవకాశాలు ఉన్నాయని రైతాంగం కలత చెందుతుంది. జిల్లా పరిధిలో మోన్ శాంటో, గంగాకావేరి, కావేరి, ప్రోఆగ్రో,నాథ్ సీడ్, సింజెంటా,కోర్టేవ లాంటి తదితర 16 కంపెనీలకు చెందిన పేరెంట్ మొక్కజొన్నను రైతాంగం సాగు చేస్తుంది. అయితే కొన్ని సందర్భాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయిన సందర్భంగాలు కోకొల్లలు. దీనికి కారణం కొన్ని రకాలలో రోగ నిరోధక శక్తి తగినస్థాయిలో లేకపోవడంతో తెగుళ్ల బారిన పడడం, ఆలస్యంగా విత్తడం కూడా ఒక కారణంగా అనుభవజ్ఞులైన రైతులు తెలుపుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కంపెనీలు సరఫరా చేసిన విత్తనాల్లో తేడా ఉంటే పూర్తిస్థాయిలో రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. ఇటువంటి సందర్భాల్లో కొన్ని కంపెనీలు అయితే రైతుల వైపు కన్నెత్తి చూడకుండా పలాయనం చిత్తగించిన సందర్భాలు లేకపోలేదు. ఇటువంటి సందర్భాలలో రైతుల సంక్షేమం కోరే కొన్ని కంపెనీలు మాత్రమే పూర్తిస్థాయిలో రైతులను ఆదుకుంటున్నాయి. రైతులు అష్ట కష్టాలకోర్చి ఆరుగాలాలు కష్టపడి పండించిన పంట ప్రకృతిలో సంభవించే మార్పులకు ఒక్కొక్కసారి మగగాని, ఆడగాని ఏదో ఒకటి చచ్చిపోయి పూర్తిగా నష్టపోతున్నామని రైతులు కలత చెందుతున్నారు. ప్రభుత్వ అధికారులు ఈ కంపెనీలపై పర్యవేక్షణ చర్యలు చేపట్టి రైతన్నలు నాలుగు కాలాలు మనుగడ సాగించేలా కాపాడాలని కోరుకుంటున్నారు.

## ఉత్తమ సేవా ప్రశంసా పత్రం

# అందుకున్న జయరాం


**పెదన జనవరి 27 సూర్య న్యూస్ :** పంచాయతీలను అభివృద్ధి దిశగా పరుగులు



పెట్టించి, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ను పూర్తిస్థాయిలో అమలు చేపించి గ్రామాల్లో పారిశుద్ధ్యంను నిర్మూలించేందుకు కృషి చేసినందుకు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జే అరుణ్ కుమారి చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రసంశా పత్రాన్ని పెడన మండల ఈ ఓ ఆర్ డి. ఎం.జై రామ్ అందుకున్నారు. 76 వ గణతంత్ర దినోత్సవసందర్భంగా ఈ ఉత్తమ సేవా ప్రసంశా పత్రాలను వివిధ డిపార్ట్మెంటులలో పనిచేసిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా అందజేశారు. పెదన మండలంలో నాలుగు సంవత్సరాలుగా ఈవోపీఆర్డి గా పనిచేశారు. ప్రభుత్వం నుండి ఏ సంక్షేమ కార్యక్రమం వచ్చిన ఆయా పంచాయతీలలో అమలుపరిచేందుకు శాయశక్తుల శక్తి వంచన లేకుండా పనిచేస్తున్న ఈవో ఆర్ డి జయరామ్ కు అవార్డు రావడం మండలంలోని నాయకులు ,పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ఉత్తమ సేవ అవార్డులను ఆయన కెరీర్లో నాలుగు సార్లు తీసుకోవటం హర్షించదగ్గ విషయం. మండలంలో 24 పంచాయతీలలో ఒక ఫైలు కూడా ఆయన దగ్గర పెండింగ్ ఉండదు. కిందిస్థాయి అధికారుల చేత పనిచేయించటంలో పరుగులు పెట్టిస్తుంటారు. ఎవరిని బాధించకుండా ఒత్తిడి లేకుండా సకాలంలో పని నిర్వర్తించాలని అధికారులకు సూచిస్తూ ఉంటారు. పెండింగ్ వర్క్ అంటూ ఉండకూడదని ఎప్పటికప్పుడే వర్క్ చేసుకుంటూ ప్రతి దాన్ని కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సిబ్బందికి సూచించేవారు .ఇలాంటి అధికారి మండలానికి ఒక్కరు ఉన్న ఆ మండలంలో ఉన్న పంచాయతీలు అన్ని అభివృద్ధి బాటలో పయనిస్తాయి. ఉత్తమ సేవ ప్రసంశా పత్రాన్ని తీసుకోవటం గర్వించదగ్గ విషయమని ఉత్తమ సేవకు అర్హత కలిగిన వారికి ఇవ్వటం హర్షించదగ్గ విషయమని కార్యాలయ సిబ్బంది కార్యదర్శులు ప్రశంసించారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధి చెయ్యాలి

**గన్నవరం జనవరి 27సూర్య న్యూస్** బాపులపాడు మండలం పెరికిడు గ్రామం రైతులందరూ దూడలు, గేదెలు, ఎద్దులు, మరియు సన్న జీవాలు పంపకంలో తగు




జాగ్రత్తలు వహించాలని కానుమోలు పశు వైద్య అధికారి కె.రేవతి రైతులకు సూచించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం పెరికిడుగ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రేవతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరి 20 నుండి 31 తారీకు వరకు పశు వైద్య ఆరోగ్య శిబిరాలు జరగడం జరిగినది అని.గేదెలకు సకాలంలో టీకాలు వేయించాలని గొర్రెలకు. మేకలకు. బొబ్బ టీకాలు వేయించాలన్నారు. పాడి రైతులకు సీజన్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించారు. అనంతరం గొర్రెలు, మేకలు లేగ దూడలకు నట్ట నివారణ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లబోతు జాను ప్రకాష్, ఆరేపల్లి సుబ్బారావు, గొరిపర్తి సత్యనారాయణ, కరణం లక్ష్మి, పుట్టు ప్రసాద్, నాగేశ్వరరావు, వెంకట్రామయ్య, పశు వైద్య సిబ్బంది. ఆర్. రాంబాబు, రవి, కిషోర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు జి ఎం శేఖర్ స్వామిని

# ఘనంగా సన్మానించిన మిరియాల అంజి

**ధర్మవరం జనవరి 27 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షునిగా 2.వ సారి ఎన్నికైన తర్వాత మొదటిసారిగా ధర్మవరం పట్టణానికి విచ్చేసిన సందర్భంగా



ధర్మవరం పట్టణానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు శ్రీ సత్య సాయి జిల్లా రాధా - రంగా మిత్రమండలి జిల్లా అధ్యక్షులు మిరియాల అంజి బిజెపి పార్టీ జిల్లా అద్యక్షకుడు G.M శేఖర్ స్వామి ని శాలవాతో పూల బొకే తో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిరియాల అంజి మాట్లాడుతూ జి ఎం శేఖర్ స్వామి భవిష్యత్తులో మరిన్ని పొందాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# శ్రీ సిద్ధ లింగేశ్వర్ స్వామి ఆలయంలో పూజలు



**పులివెందుల జనవరి 27 సూర్య న్యూస్:** మండల పరిధిలోని నా మాల గుండు శ్రీ సిద్ధ లింగేశ్వర్ స్వామి ఆలయంలో సోమవారం పరమ శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు అర్చన నిర్వహించారు, ప్రత్యేక అలంకరణ అన్న స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

# ఆదర్శంగా నిలుస్తోన్న "నమస్కృతి"

## విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతోన్న "గురుదేవ్"...తల్లిదండ్రుల్లో రెట్టింపవుతోన్న ఆత్మవిశ్వాసం

**చర్ల జనవరి 27 సూర్య న్యూస్ :** ప్రతి ఏటా దాదాపు అన్ని పాఠశాలల్లో వార్షికోత్సవ వేడుకలు సాదాసీదాగా పిల్లలకు











ఆట, పాటలు, తదితర క్రీడలతో మనోరంజం చేసేవిగా సాగి పోతుంటాయి. కానీ ఈ విద్యాలయంలో మాత్రం విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక స్పృహ పెంపొందించే విధంగా నిర్వాహకులు ప్రయత్నం చేస్తుంటారు. ఈ స్కూల్ పేరు వినని వారుండరంటే అతిశయోక్తి కాదేమో. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీలోని మారుమూల మండలమైన చర్లలో విజయవంతంగా కొనసాగుతోన్న విద్యాలయమే... "గురుదేవ్". ఈ విద్యాలయంలో కూడా వార్షికోత్సవ వేడుకలు జరుగుతుంటాయి. అన్నీ పాఠశాలల్లో జరిగే విధంగా కాకుండా కొంచెం ప్రత్యేకంగా, వినూత్నంగా నిర్వహించేందుకు సర్వశక్తులు ఒడ్డుతుంటారు ఈ స్కూల్ ప్రధానోపాధ్యాయులు హెచ్ జీవీ. గిరి. ఈయన క్రియేటివిటీని చూసి మిగతా పాఠశాలల యాజమాన్యాలు సైతం ముక్కున వేలేసుకుంటారంటే నమ్మశక్యంగా లేదు కదూ.. కానీ ఇది నిజమని స్థానిక విద్యావంతుల అభిప్రాయం. ఈ సారి కూడా "గురుదేవ్ విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపేందుకు "నమస్కృతి" ప్రోగ్రాంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం విద్యార్థులే తమ తమ తల్లిదండ్రులను స్కూల్కు సాదరంగా ఆహ్వానించడమే. విద్యాలయానికి చేరుకున్న తల్లిదండ్రులకు ప్రత్యేకంగా గౌరవం, సుస్వాగతం పలకడంతో తల్లిదండ్రుల్లో ఎనలేని ఆనందం వారి సొంతం కావడంతో "గురుదేవ్" యాజమాన్యంపై గౌరవం పెరుగుతుందని పిల్లల అమ్మనాన్నల కామెంట్స్ దీంతో యాజమాన్యం ప్రతి ఏటా

తనదైన మార్క్ ను జిల్లా వ్యాప్తంగా సృష్టించుకోగలిగింది. మొదటి రోజైన శనివారం ఈ "నమస్కృతి" కార్యక్రమాన్ని ఎంఈఓ పరిటాల వెంకట రమణ, విలేఖర్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన, లోగోను ఆవిష్కరించి ఘనంగా ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎఈవో మాట్లాడారు. గురుదేవ్ విద్యాలయం వార్షికోత్సవంలో "నమస్కృతి"ని తల్లిదండ్రులకు అంకితం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే విధంగా ఉందని, విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని విద్యార్థులను మనసార ఆశీర్వదించారు. నర్సరీ నుండి 4వ తరగతి వరకు చిన్నారులు సందేశాత్మకమైన కార్యక్రమాలతో పాటు అలరించే ఆటపాటలతో అందరినీ అలరించారు. రెండవ రోజైన ఆదివారం నాడు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హెచ్ జీవీ. ప్రసాద్ తిరంగా జెండాను ఆవిష్కరించారు. విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్దలు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. 5 వతరగతి నుండి 7వ తరగతి విద్యార్దుల నృత్యాలతో మనోరంజిమగా ఉంది. మూడవ రోజైన సోమవారం నాడు పాత్రికేయులు జ్యోతి ప్రజ్వలనం చేశారు. అనంతరం పాఠశాల హెచ్ ఎం హెచ్ జి వి ప్రసాద్ జర్నలిస్టులను శాలువాలతో సత్కరించారు.. పాఠశాలలోని ఆయాలను, వర్కర్లను కూడా శాలువాలతో సన్మానించారు. అనంతరం 8వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులు చేసిన కూచిపూడి డాన్స్, జానపద నృత్యాలు, ఫోక్ డ్యాన్సులతో పాఠశాల ప్రాంగణమంతా చప్పట్లతో మారుమ్రోగడమే కాక అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. సమాజంలో చోటు చేసుకుంటున్న ఘోరాలను అరికట్టేందుకు ప్రజలను మేల్కొలిపేందుకు తీర్చిదిద్దిన సన్నివేశాలు చూపరులను ఔరా అనిపించాయి. ఫలితంగా విద్యార్థుల్లో స్ఫూర్తి, అంకిత భావం పెరగడాన్ని తల్లిదండ్రులు కళ్లారా చూసి ఆనంద భాష్పాలు కారుస్తున్న దృశ్యాలు పిల్లల భవిష్యత్తు ఎలా ఉండబోతుందో అంచనాలు వేసుకుంటున్నారంటే అతిశయోక్తి కాదేమో. ఇలాంటి కనుల విందుగొలిపే కార్యక్రమాలను చూసిన ప్రతి ఒక్కరి నోట "గురుదేవ్" విద్యాలయం హెచ్ జీవీ. గిరిపై మరింత అభిమానం పెరిగిందని, అందరూ ఆయన్ను భుజం తట్టి శభాష్ అని వెళ్లడం విశేషమే అని చెప్పవచ్చు. "నమస్కృతి"తో ఇతర పాఠశాలల యాజమాన్యాలకు ఆలోచింపజేసేలా... ఇలా కూడా చేయవచ్చా అని అందరినీ సంభ్రమాశ్చర్యంలో ముంచేశారు గురుదేవ్ విద్యాలయం హెచ్ఎం హెచ్ జీవీ. గిరి అని చెప్పక తప్పడం లేదనిపిస్తోంది. గురుదేవ్ విద్యాలయంలో ఘనంగా జరిగిన పాఠశాల వార్షికోత్సవం "నమస్కృతి" మూడు రోజుల పాటు విజయవంతంగా సాగేందుకు సర్వశక్తులు కష్టపడిన స్కూల్ తోటి ఉపాధ్యాయులు, స్టాఫ్ కు హెచ్ ఎమ్ గిరి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగం

# భారత రాజ్యాంగం

**పెదన జనవరి 27 సూర్య న్యూస్ :** స్వాతంత్ర్యం సంపాదించుకున్న తర్వాత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వం వహించి రూపకల్పన చేయటం జరిగిందని ,



ప్రపంచంలోనే అన్ని దేశాలు గర్వించదగ్గ రాజ్యాంగం భారత రాజ్యాంగం అని గూడూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదన్ రావు అన్నారు. గూడూరు మండల కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. గూడూరు మండల ఎంపీడీవో టి అనూహ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే భారత రాజ్యాంగం అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అని ఆమె అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారధ్యంలో ఆయన రూపొందించిన రాజ్యాంగం లోనే ఆర్టికల్స్ అనుకూలంగా నడుచుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మధుసూదన్ రావు మాట్లాడుతూ రాజ్యాంగం లోనే అంశాలను పాటిస్తూ పెద్ద భారతదేశంలో కులమతాలకు అతీతంగా సోదరభావంతో మెలుగుతున్నామంటే అది రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాల వలనేనన్నారు. ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి కట్టుబడి పని చేస్తున్నారని అదంతా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని హక్కుల వలన అన్నారు. ఎంతోమంది విద్యార్థులు నాయకులు స్వాతంత్ర సమరంలో పాల్గొని ప్రాణాలు కోల్పోయారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గూడూరు జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, సర్పంచ్ లింగం సులోచన రాణి,ఈవో పి ఆర్ డి. బి. రాజేశ్వరి, కార్యాలయ సిబ్బంది, విద్యాశాఖ అధికారులు ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జల్లేరు జలాశయం లో చేప పిల్లలు విడుదల చేసిన

# పోలవరం శాసనసభ్యుల చిర్రి బాలరాజు

**ఏలూరు బ్యూరో/బుట్టాయిగూడెం జనవరి 27 సూర్య న్యూస్:-** బుట్టాయగూడెం మండలం అలివేలు వద్ద గుబ్బల మంగమ్మ జల్లేరు జలాశయంలోకి సుమారు లక్ష చేపపిల్లలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు చేప పిల్లలను విడుదల చేశారు. ఈయనతో పాటు ఐటీడీఏ ప్రాజెక్ట్



ఆఫీసర్, ఆర్డీవో,, ఫిషరీస్ ఏది, మండల తహసీల్దార్లు చేప పిల్లలని జలాశయం లోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ బుచ్చిరాజు, గ్రామసర్పంచులు , ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

## ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల డిమాండ్

**ఏలూరు బ్యూరో జనవరి 27 సూర్య న్యూస్:** గత ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని



ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రామ చంద్రరావు పేటలో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు పూర్తి చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 7నెలల పూర్తి కావస్తుందని, ఎన్నికల హామీ మేరకు పట్టణాలలో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గృహ నిర్మాణ సామాగ్రి ధరలు పెరిగిన కారణంగా నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఇంటి పట్టాలతో పాటు,ఇళ్ల నిర్మాణం కోసం పోరాడిన పార్టీ సిపిఐ అన్నారు.ఈ కార్యక్రమంలో అడారి మల్లీశ్వరి,దొడ్డి లక్ష్మమ్మ లతో పాటు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తోపుదుర్తి మహేష్ రెడ్డి మరణం వెనుక చాలా అనుమానాలు ఉన్నాయి

**గత కొన్ని రోజులుగా ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజారెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నాడు**

**ఈ క్రమంలో మహేష్ రెడ్డి రైలు పట్టాలపై శవమై కనిపించడం అనుమానాలకు తావిస్తోంది..దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలి.. పరిటాల శ్రీరామ్**

**శ్రీ సత్యసాయి బ్యూరో జనవరి 27 సూర్య న్యూస్** ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చెందిన తోపుదుర్తి మహేష్ రెడ్డి మరణం వెనుక చాలా అనుమానాలు ఉన్నాయని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమలదొడ్డి-నాగిరెడ్డిపల్లి మార్గంలో ఉన్న రైల్వే పట్టాలపై తోపుదుర్తి మహేష్ రెడ్డి శవమై కనిపించడం తీవ్ర సంచలనం రేపింది. విషయం తెలుసుకున్న పరి టాల శ్రీరామ్ అనంతపురం ప్రభుత్వా సుపత్రిలోని మార్చురీ వద్దకు చేరుకొని. మహేష్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మహేష్ రెడ్డి తల్లి దండ్రులను ఓదార్చారు. యువకుడు, ధైర్యవంతుడైన మహేష్ రెడ్డి మరణం చాలా బాధాకరమని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. 2019 తర్వాత తోపుదుర్తి మహేష్ రెడ్డి తనను కలిశాడని.. అప్పటినుంచి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయన సోదరులు అతన్ని టార్గెట్ చేశారన్నారు. వారి భూముల విషయంలో లేని సమస్యలు సృష్టించి ఇబ్బందులు పెట్టార న్నారు.






అక్రమంగా కేసులు పెట్టి చాలాసార్లు కొట్టారన్నారు. ఆ క్రమంలో తన పేరు చెప్పాలని ఎన్ని సార్లు ఒత్తిడి తెచ్చినా మహేష్ రెడ్డి ధైర్యంగా నిలబడ్డారన్నారు. గత కొన్ని రోజులుగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజారెడ్డి మహేష్ రెడ్డితో అతని తండ్రికి ఫోన్ చేసి బెదిరింపులకు దిగాడన్నారు. ఇందుకు ఫేస్ బుక్ లో ఉన్న కొన్ని పోస్టులే సాక్ష్యం అన్నారు. ఈ క్రమంలోనే అతను రైలు పట్టాలపై శవమై కనిపించడం చాలా అనుమానాలకు తావిస్తోందన్నారు. అయితే దీనిని ఆత్మహత్యగా చిత్రీకరించి పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మహేష్ రెడ్డి మరణానికి వేరే కారణాలు ఉన్నాయని చెప్పే ప్రయత్నం కూడా చేస్తున్నారన్నారు. కానీ పోలీసులు దీనిపై నిష్పక్షపాతంగా విచారణ చేయాలని పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. మహేష్ రెడ్డి మరణంతో తోపుదుర్తి గ్రామం తో పాటు నియోజకవర్గంలో ప్రతి ఒక్కర్నీ కలచివేసిందన్నారు. ప్రకాష్ రెడ్డి సోదరులు తమ సొంత గ్రామానికి చెందిన యువకునిపై ఇలా కక్ష గట్టడం దుర్మార్గమన్నారు. మహేష్ రెడ్డికి కూడా వారి పిల్లలకు ఉన్న వయసు ఉంటుందని.. వారి కళ్ల ముందే పుట్టి పెరిగాడని.. అలాంటి వ్యక్తి విషయంలో కక్ష కట్టి వేధించడం సరైనది కాదన్నారు.ఈ విషయంలో ఎస్పీని కలుస్తామని అవసరమైతే.. ఉన్నత స్థాయిలో ఫిర్యాదు కూడా చేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

సూర్య
మంగళవారం 28 జనవరి, 2025

### యువగళం పాదయాత్ర రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా

## సంబరాలు జరిపిన రోషన్ కుమార్

**ఏలూరు బ్యూరో/చింతలపూడి జనవరి 27 సూర్య న్యూస్:** ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర మొదలుపెట్టి రెండు సంవత్సరాలైన సందర్భంగా



చింతలపూడి నియోజకవర్గంలోని గురుబట్లగూడెం సెంటర్లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచారు.ఈ సందర్భంగా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ పాత్రికేయులతో మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి లోకేష్, అప్పటి వైసిపి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కష్టాలు, బాధలు తెలుసుకునేందుకు ప్రజల వద్దకు వెళ్లాలనే ఉద్దేశంతో యువగళం పేరుతో రాష్ట్రమంతా అన్ని జిల్లాలు, పట్టణాలు, గ్రామాలు తిరుగుతూ ప్రజల కష్టాలు తెలుసుకొని, అప్పటి వైసిపి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనను ప్రజలకు వివరిస్తూ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, ఆ చైతన్యమే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయదుంబి మ్రోగించడానికి కారణమైందన్నారు.

### కసాపురం యస్.ఐ.టి.పి.వెంకటస్వామి తో

## మర్యాద పూర్వక భేటీ

**గుంతకల్లు జనవరి 27 సూర్య న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని కసాపురం స్టేషన్ రూరల్ యస్.ఐ టి.పి.వెంకటస్వామి ని గుంతకల్లు పట్టణంలోనీ యువశక్తి కంప్యూటర్



శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న మర్యాద పూర్వక భేటీ అయ్యారు.గణతంత్ర దినోత్సవం రోజునజిల్లా కలెక్టర్ మరియు యస్.పి.చేతులు మీదుగా ఉత్తమ ప్రసంసా పత్రాన్ని అందుకున్న యస్.ఐ.ని జయన్న శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.జయన్న చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను యస్.ఐ అభినందిస్తూ మా పరంగా ఏదైనా అవసరం ఉంటే మేము కూడా మీ సేవా కార్యక్రమాలలో భాగస్వాములు అవుతామని తెలిపారు.అంతకుముందు జయన్న సొంత మండలం కుందుర్పి లో యస్.ఐ. గా పనిచేసి బదిలీ మీద కసాపురం స్టేషన్ కు వచ్చారు.కుందుర్పి మండలం లో కూడా ఉత్తమ అధికారి గా అందరి మన్ననలు పొందారు.ఈ కార్యక్రమంలో శంకర్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

### మందా కృష్ణ మాదిగకు...

## పద్మశ్రీ పురస్కారం ఇవ్వడం అభినందనీయం

**హొళగుంద జనవరి 27సూర్య న్యూస్:** మాదిగ జాతి ముద్దుబిడ్డ పోరాట పటిమగల వ్యక్తి, మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం



పద్మశ్రీ బిరుదును ఇవ్వటం జాతి గర్వించదగ్గ విషయమని దళిత సంఘం నాయకులు దుర్గాప్రసాద్, తెదేపా నాయ కులు ఎస్ పంపపతి, అబ్దుల్ సుభాన్, ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ద్వారకానాథాచారి, నాగరికన్వి వెంకటేష్, ఇర్ఫాన్, మారేష్ లు అన్నారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మందా కృష్ణ మాదిగ దళిత జాతి కోసం చేసిన పోరాటాలను అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభ్యున్నతి కోసం చేసిన కృషి ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్ని అందించటం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. అలాగే రానున్న కాలంలో కూడా మందా కృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ కోసం ఎంతో దోహదపడుతుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగను గుర్తించినందుకుగాను వారికి దళిత జాతి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

### బాధితులకు భరోసా ఇచ్చిన

## లోకేష్ పాదయాత్ర

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట జనవరి27 సూర్య న్యూస్** సరిగ్గా రెండేళ్ల క్రితం యువగళం తొలి అడుగు పడింది.ఆటంకాలు ఎదురైనా, ఇబ్బందులు సృష్టించినా, అడ్డుకోవాలని కుట్రలు పన్నినా జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా



నడిపించారని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో తాతయ్య మాట్లాడారు. లోకేష్ పాదయాత్రకు రెండేళ్లు సందర్భంగా పాదయాత్ర సమయంలో లోకేష్ జన%శీ% కన్నీళ్లు తుడుస్తూ బాధితులకు భరోసా ఇచ్చారని అన్నారు. పాదయాత్ర సందర్భంగా యువత మహిళ వృద్ధులకు విద్యార్థులకు యువతకు20 లక్షల ఉద్యోగాలు సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో పొందుపరచటం అనేక హామీలను ఇవ్వడం వారికి భరోసా కల్పించడం,నేడు ఆ హామీలను అమలుపరిచే దిశగా అడుగులు వేయటం ఎంతో సంతోషకరమని అన్నారు. అలాగే నటరత్న నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రకటించటం హర్షదాయకమని అన్నారు. కళా రంగం మరియు రాజకీయ రంగంలో ప్రజా సేవలో తిరుగులేని బాలయ్య కు అందిన గొప్ప గౌరవం అని అన్నారు.పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన మందకృష్ణ మాదిగకు కూడా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.ఎస్సీ వర్గీకరణకు వారు చేసిన అలుపెరగని పోరాటం ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్లు నకరికంటి వెంకటి, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు,సంగేపు బుజ్జి తెదేపా నాయకులు వేదులపూరి సైదేశ్వర రావు,కర్ల జ్యోజి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఇచ్చిన ప్రతి హామీని మాటను

# కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది

**రాష్ట్రాభివద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారు...ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 27 సూర్య న్యూస్** ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళు తోందని ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవ ర్గంలో సోమవారం పలు సిసి రోడ్ల ప్రారంభోత్సవం మరియు అభివృద్ధి పనులకు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శంకు స్థాపన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని చెరువుకొ మ్ముపాలెం, కొత్త బెల్లంకొండ వారి పాలెం, పెద్దవరం





గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రింద రూ. 35 లక్షల రూపాయల సీసీ రోడ్లు మరియు 193:00 లక్షల రూపాయలు కోనాయపాలెం (కాట్రేనిపల్లి – పెద్దవరం) బండిపాలెం గ్రామ తారు (బీటీ) రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అనంతరం గ్రామంలో 17 లక్షల 50 వేల రూపాయల సి సి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. క్రక్స్ బయోటెక్ కంపెనీ వారి సహకారంతో కొత్త బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన మంచినీటి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చిన క్రక్స్ యాజమాన్యం వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను అన్నివర్గాల ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండాగా, ఇచ్చిన ప్రతి హామీని, మాటను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.

## మా భూమి సమస్యను పరిష్కరించండి

**మాకు న్యాయం చేయండి**

**హొళగుంద జనవరి 27సూర్య న్యూస్:** మండలంలోని నెరణికి తాండ గ్రామంలో తమ భూమి సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని నెరణికి తాండ గ్రామానికి



చెందిన మేఘ్యు నాయక్, వినోద్ నాయక్ లు సోమవారం స్థానిక ఇన్చార్జి తహసిల్దారు నిజాముద్దీన్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 522 జే నందు విస్తీర్ణం 1.13 సెంట్ల పైకి 0.67 ఎకరాలు , మరియు 523 సర్వే నంబర్లు 6.70 ఎకరాల విస్తీర్ణం పైకి 4.02 ఎకరాలు కలిసే మొత్తం 4.69 ఎకరాల భూమి తమ తాత దాసా నాయక్ పేరు పై 1943లోనే కొనుగోలు ద్వారా తమకు సంక్రమించి ఉందన్నారు .అయితే దీనిని అదే గ్రామానికి చెందిన కొంతమంది అక్రమంగా రెవిన్యూ కార్యాలయంలో తమ పేర్లపై ఆన్లైన్ అడంగల్ లో మరియు పట్టా పాస్ పుస్తకాలను పొంది ఉన్నారని, కావున స్థానిక తాసిల్దారు వారు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.ఇందుకు స్పందించిన ఇన్చార్జి తహసిల్దారు నిజాముద్దీన్ వీఆర్వో ద్వారా విచారణ జరిపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో దామోదరం, బాధితులు హరిశ్చంద్రనాయక్ శశి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో మహిళ మృతి

**సి.బెలగల్ జనవరి 27 సూర్య న్యూస్** మండల పరిధిలోని పలుకుదొడ్డి గ్రామంలో బోయ బుజ్జమ్మ 25సం, అనే మహిళ ఆదివారం తెల్లవారుజామున కిడ్నీ వ్యాధితో మృతి చెందిన



సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నందవరం మండలంలోని కనక వీడు గ్రామానికి చెందిన బోయ బుజ్జమ్మను గత తొమ్మిది సంవత్సరాల క్రితం బెలగల్ మండలంలోని పలుకుదొడ్డి గ్రామ వాస్తవ్యుడు బోయ నాగేంద్ర కు ఇచ్చి వివాహం జరిపిం చారు. వీరి దాంపత్య జీవితానికి ఒక ఆరు సంవత్సరాలకుమారుడు . అయితే మృతురాలుబుజ్జమ్మ భర్త గత ఆరు సంవత్సరాల క్రితం కడుపునొప్పి తాళలేక పురుగుల మందు సేవించి మృతి చెందారు. ఇప్పుడు తల్లి మరణించడంతో అజయ్ కుమార్ అనాధగా మిగిలారు. బుజ్జమ్మ మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుమారుడు అజయ్ కుమార్ రోదనలు పలువురు చూపులను కంటతడి పెట్టించాయి. దీంతో గ్రామస్తులు అనాధగా మారిన అజయ్ కుమార్ కు ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ



**జగ్గయ్యపేట జనవరి27 సూర్య న్యూస్** బార్ అసోసియేషన్ న్యాయవాది బెజవాడ బిక్షమయ్యపై పోలీసుల అక్రమ చర్యలను ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలియజేసారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో న్యాయవాదుల సేవల ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు,బత్తుల వెంకటరామయ్య, యర్రమాసు ధనుంజయుడు, రాయపూడి శ్రీనివాసరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు,కృష్ణయ్య, ఆంజనేయులు, శ్రీనివాసరావు, రావూరి ప్రసాద్, పూల నాగరాజు, దాసరి నాగేశ్వరావు, జగ్గజీవన్ రావు, కరిసే రత్న బాబు, శ్రీధర్, అశోక్,శేషకుమారి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి భవిష్యత్తుకు ఉరి యూపిఎస్ విధానం

**తాళ్ళపూడి జనవరి 27 సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానానికి (ఎన్పిఎస్/సిపిఎస్) బదులుగా జనవరి 25వ తారీకున కేంద్ర ప్రభుత్వం యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యుపిఎస్) అనే ఒక కొత్త విధానానికి గెజిట్ విడుదల చేయడం జరిగింది. ఏప్రిల్ 1, 2025 నుండి కేంద్ర ప్రభుత్వ విధులలో చేరిన ఉద్యోగులందరూ యుపిఎస్ పరిధిలోకి వస్తారు. కనీసం 10 సంవత్సరాలు సర్వీస్ ఉన్నటువంటి ఉద్యోగులకు ఈ విధానం వర్తిస్తుందని 25 సంవత్సరాలు లేదా ఆ పైన సర్వీస్ పూర్తి చేసిన వారికి చివరి వేతనంలో 50% బెనిఫిట్స్ ఉంటాయని తెలియజేయడం జరిగింది పాత పెన్షన్ విధానం(ఓపిఎస్ )లో ఉద్యోగి దాచుకున్న 100% సొమ్ము మొత్తాన్ని రిటైర్ అయిన తర్వాత తిరిగి ఇస్తుండగా , 2004 లో తీసుకువచ్చిన నూతన పెన్షన్ విధానం (ఎన్పిఎస్/సిపిఎస్) 60% మాత్రమే వెనక్కి ఇచ్చేవారు. ఇప్పుడు యూనిఫైడ్ పెన్షన్ విధానం (యుపిఎస్) లో 100% ఉద్యోగి సొమ్ము ప్రభుత్వమే తీసుకుంటుంది ప్రతి నెల 10% చొప్పున 30-40 సంవత్సరాలు సర్వీసు చేసి ఉద్యోగి దాచుకున్న మొత్తాన్ని రిటైర్ అయిన తర్వాత ఇవ్వకుండా మొత్తం సొమ్మును ప్రభుత్వమే తీసుకోవటం అత్యంత దారుణమైన విషయం ఇది రిటైర్ అయిన ఉద్యోగికి ఉరితో సమానమని ఏపీసిపిఎస్ఈఏ జిల్లా అధ్యక్షులు జోడాల వెంకట్ దుయ్యబట్టారు. కేవలము ఉద్యోగుల సొమ్ము కార్పొరేట్ శక్తులకు అడ్డంగా దోచిపెట్టడానికి తీసుకొచ్చిన విధానమే యుపిఎస్ అని వారు విమర్శించారు ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎన్పిఎస్/ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఉద్యోగులంతా పోరాటం జరుపుతుంటే ఇప్పుడు అంతకంటే హీనమైన యుపిఎస్ విధానాన్ని తీసుకురావడం అప్రజాస్వామికమని వారు విమర్శించారుకేంద్ర ప్రభుత్వం లో భాగస్వామ్యమైన ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు అత్యంత దారుణమైన యుపిఎస్ విధానానికి మద్దతు ఇవ్వకూడదని, రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్ విధానానికి, యుపిఎస్ విధానానికి పెద్దగా తేడా లేదన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని నిలుపుదల చేసిన విషయం గుర్తు చేశారుమన రాష్ట్రంలో ఎన్నికల ముందు మేనిఫెస్టోలో మరియు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇచ్చిన హామీ మేరకు జిపిఎస్/సిపిఎస్ విధానానికి బదులుగా పాత పెన్షన్ లో ఉన్న ప్రయోజనాలను కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గతంలో సిపిఎస్ ఉద్యోగులకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటి ఇచ్చి మేలు చేశారని, అదేవిధంగా ఇప్పుడు కూడా సిపిఎస్ ఉద్యోగులకు మేలు చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

### అన్నా క్యాంటీన్ లో అన్నదానం చేసిన

## జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**ఈ వారం దాత గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ**


**కాకినాడ బ్యూరో /జగ్గంపేట జనవరి 27 సూర్య న్యూస్** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి



తూర్పుగోదావరి జిల్లా, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, జాస్తి వసంత్, భూపాలపట్నం ప్రసాద్, రాయి సాయి, బద్ది సురేష్, కోడూరి రమేష్, ఎండి కాజా, గారపాటి మధు, ముక్క పాలు బాబు, గుడివాడ శివ, గెడ్డం కృష్ణమోహన్, ప్రేమ స్వరూప్ బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి వెంకట్రామన్ వర్ధంతి వేడుకలు

**తాళ్ళపూడి జనవరి 27 సూర్య న్యూస్ :** భారత మాజీ రాష్ట్రపతి వెంకట్రామన్ వర్ధంతి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో సోమవారం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు దున్నా దుర్గారావు తెలిపారు విద్యా ర్థులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది వెంకట్రామన్ చిత్ర పటం వద్ద పుష్పాంజలి ఘటించి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యా యులు వెంకట్రామన్ గురించి వివరించారు వెంకట్రామన్ భారత 8వ రాష్ట్రపతి. రాజనీతిజ్ఞుడు, రచయిత, స్వాతంత్ర్య సమర యోధుడు ఈయన తంజావూరు జిల్లాలోని రాజామాదం అనే గ్రామంలో జన్మించారు ఈయన పూర్తి పేరు రామస్వామి వెంకట్రామన్. మద్రాసులో బ్యాచిలర్ డిగ్రీ, న్యాయ డిగ్రీ చదివాడు. వెంకట్రామన్ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నాడు జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుండి విడుదలయ్యాక మద్రాసు హైకోర్టులో, సుప్రీంకోర్టులో న్యాయ వాద వృత్తి ప్రారంభించాడు భారత రాజ్యాంగం



రూపొందించుటలో సహాయ పడ్డాడు 1950లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా స్వతంత్ర భారత తాత్కాలిక పార్లమెంటుకు ఎన్నికయ్యాడు కేంద్ర ప్రభుత్వంలో పరిశ్రమలు, ఆర్థిక, రక్షణ మంత్రిగా పనిచేశారు 1984 నుండి 87 వరకు భారత ఉపరాష్ట్రపతిగా పనిచేశాడు తర్వాత 1987 జూలై లో రాష్ట్రపతిగా ఎన్నికయ్యాడు వెంకట్రామన్ కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, భారత ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా సేవలు అందించి 98 ఏళ్ళ వయసులో అనారోగ్య కారణాలతో 2009 జనవరి 27న మరణించారు అని చెప్పారు వెంకట్రామన్ స్వాతంత్ర్య సమర యోధుడిగా, మంత్రిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలు కొనియాడదగినవి అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా కుమారి, ఆశా వర్కర్ మణి కుమారి, విద్యార్థులు ఉన్నారు .